1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | మే 10, 2024 | www.navatelangana.com

## జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**నవతెలంగాణ-చండూరు**



రైతులు, కార్మికులు, కూలీల పక్షాన పోరాడే సీపీ(ఐ)ఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ టౌన్ శాఖ కార్యదర్శి కర్నాటి సుధాకర్ ఓటర్లను కోరారు. గురువారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో సాధారణ ప్రజలు, కూలీలు,మధ్య తరగతి ఉద్యోగాలు, మహిళలు ధరల పెరుగుదలతో కష్టపడుతూ బ్రతుకును నెట్టుకురావాడంలో ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఖమ్మంరాములు, పెదగాని నర్సింహ, కర్నాటితుకారం, కర్నాటి యాదయ్య పసుపుల చెన్నయ్యమూసుకో బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-నాంపల్లి**



భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నాంపల్లి మండల కేంద్రంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్, నాంపల్లి మాజీ ఎంపీటీసీ కోరే ప్రమీల మురళి, బెల్లి సత్తయ్య మాజీ వార్డు సభ్యులు కామిశెట్టి పాండు, కర్నే యాదయ్య, కర్నాటి మహాత్మ, పంగ కొండయ్య, నాంపల్లి బిక్షం, నాంపల్లి సంజీవ, కామిశెట్టి యాదయ్య, దోటి నరసింహ, ఎదుళ్ళ యాదగిరి, కంకటి నాగరాజు, నేరెళ్ల సైదులు, గౌరు కిరణ్, కామన బోయిన మధు, కస్తూరి రాము, ఎండి జానీ పాల్గొన్నారు.

# జాహంగీర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**నవతెలంగాన-చిట్యాలటౌన్**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చి పదేండ్లవుతున్నా దేశంలో చేసిన అభివృద్ధి శూన్యమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య విమర్శించారు. చిట్యాల పట్టణ కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కులం, మతం పేరుతో, దేవుడి పేరుతో ప్రజలను మరోసారి మోసగించాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కరించ డంతోపాటు ప్రతి పేద వాడి అకౌంట్‌లో 15 లక్షల



రూపాయలు వేస్తామని మోసగించారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్ రైల్వేపబ్లిక్, ట్రాన్స్‌పోర్టు, జాతీయ రహదారులు, విద్యుత్ ,విమానాశ్రయాలు తదితర సంస్థల్ని ప్రయివేట్‌పరం చేసిందన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కార్మిక,రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకుల ప్రజావ్యతిరేక విధానాల్ని ఎండగట్టే వామపక్ష సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహ, శీలా రాజయ్య,లడే రాములు, మాదరబోయిన వెంకన్న, ఐతరాజు యాదయ్య, కందగట్ల గణేష్,లోడె విష్ణుమూర్తి, అవిశెట్టి నర్సింహ, చిర్రబోయిన గట్టయ్య, బూరుగు విజయకుమార్,ఏళ్ల మారయ్య, బొడ్డు బాబురావు,బెల్లి మల్లేశం, జిట్ట స్వామి, రమాదేవి, రమేష్, డేవిడ్, ఇందిరా, లింగయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక

**నవతెలంగాణ-నల్లగొండటౌన్**



కాంగ్రెస్‌లో నూతన చేరికలతో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ నల్లగొండ పట్టణఅధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం నల్లగొండ మండలం దండంపల్లిలో పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు ఈరోజు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హస్తం కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పామనగుండ్ల అశోక్‌యాదవ్, యాదవ్ సంఘం అధ్యక్షుడు అల్లి పాండు, అల్లి వెంకన్న పామనుగుండ్ల సత్తయ్య అల్లికవిత, పామనుగుండ్ల బాలరాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీలకు చెందిన వారు చేరడంతో ప్రతి బూత్‌లో మెజార్టీ పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లెబోయిన ఆంజనేయులు, మాజీ సర్పంచ్ అల్లి నాగలక్ష్మి శంకర్, ఎంపీటీసీ చింత ఎల్లమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ చింత ఎల్లయ్య, గిరి చైతన్య, రమేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**



ఇంటి ఆరు బయట నిద్రిస్తున్న ఓ వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు మారణాయుధాలతో వచ్చి దారు ణంగా హత్య చేసిన ఘటన గురు వారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆంగోత్ తండా గ్రామంలో చోటుచేసుకుంది. కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం ఆంగోతు తండాకు చెందిన ఆంగోతు జగ్రు(50) గురువారం రాత్రి తన ఇంటి ముందు మంచంపై నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు వచ్చి తలపై బలంగా నరకడంతో జగ్రు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ రమ్మూర్తిలు సంఘటన స్థలానికి వెళ్లి హత్య జరిగిన తీరును పరిశీలించారు. మృతుని భార్య బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతునికి నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడు. ముగ్గురు కూతుర్లకు వివాహం అయింది.

## క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-చండూరు**

గట్టుప్పల్ మండలంలోని తేరటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని గురువారం ఇంటింటి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొరిగే సత్తయ్య, మాజీ సర్పంచ్ మలిగె శ్రీశైలం, వరకాల రాధాకృష్ణ, పగిళ్ల కొండయ్య, బొట్ట సుప్రీం,గొరిగె శంకర్, బిజిలి రాములు, మలిగే మల్లేష్, బండ రవితేజ, బండారు పూర్ణ, అచ్చినరాములు గుర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ హయంలో తెలంగాణ సమృద్ధిగా అభివృద్ధి చెంది రాష్ట్రంగా ఏర్పాటైందని జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. గట్టుప్పల్ మండలకేంద్రంలో భాగంగా 188,189 బూత్‌లలో ముమ్మరంగాప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి అంజయ్య, తిరందాస్ ఆనంద్ , దోర్నాల అమరేందర్ , మోద్గు శంకర్ రెడ్డి, కర్నాటి అబ్బయ్య, భీమగాని యాదయ్య, జెల్ల అంజయ్య, కర్నాటి వెంకటేశం, నారని జగన్,జూలూరి పురుషోత్తం, పెదగాని శ్రీను, పున్న ఆనంద్ , నేలంటి వెంకటేశం. తదితరులు పాల్గొన్నారు.

# 10 మందిపై పిచ్చికుక్కల దాడి

- ఒకరి పరిస్థితి విషమం
- భయాందోళనలో గ్రామస్తులు
- 20 రోజుల కింద కుక్క కాటుతో వ్యక్తి మృతి

**నవతెలంగాణ-పెద్దవూర**



గత 20 రోజుల క్రితం కాంగ్రెస్ సోషల్ మీడియా ఆర్గనైజేషన్ తుడుం నరేందర్ పిచ్చి కుక్కకాటుకు మృతి చెందిన విషయం మరువ ముందే మళ్లీ ఒకటికాదు రెండుకాదు ఏకంగా ఐదు పిచ్చి కుక్కలు స్వైర విహారం చేసి అరగంట వ్యవధిలోనే 10 మందిని తీవ్రంగా గాయపర్చిన ఘటన బుధవారం రాత్రి నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెదవూర మండలం పోతునూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం తొలుత ఒక పిచ్చి కుక్క పోతునూరు గ్రామంలో సంచరిస్తూ కంటికి కనబడ్డ వారందరిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. ఆ తరువాత వెంటనే మరో నాలుగు కుక్కలు వచ్చి నడుచుకుంటూ వెళుతున్న, వాహనాలపై వెళుతున్న, వ్యవసాయ పొలాలకు వెళుతున్న వారిపై, మహిళలపై దాడి చేసి 10 మందిని గాయ పరిచ్చాయి. గాయపడ్డ వారిలో మారెపల్లి మల్లయ్య, ఎలిజాల చంద్రయ్య, ఇన్ ఫాముల విశ్వనాదం, తుమ్మ పాపయ్య, పెండ్యాల నర్సింహారావు, ఎరుకల సైదమ్మ, మారపల్లి బిక్షం, పెండ్యాల సరస్వతమ్మ, తుమ్మ రూతమ్మ, మరో కొంతమందని గాయపర్చాయి. మారేపల్లి మల్లయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని సాగర్ ఏరియా ఆసుపత్రికీ తరలించారు.



మండలంలోని ప్రతి గ్రామంలో 50నుంచి 100కు పైగా కుక్కలు ఆయా గ్రామాల ప్రజలను బేంబేలెత్తిస్తున్నాయి. గ్రామాల్లో కుక్కలను నియంత్రణ చేయక పోవడంతో వాటి సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. కుక్కలను అరికట్టాలని సంబంధిత అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

## చేనేతలు కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దు

**నవతెలంగాణ-చండూరు**



చేనేతలను విస్మరించిన కాంగ్రెస్‌కు ఎంపీ ఎన్నికల్లో ఓటు వేయకుండా తగిన బుద్ధి చెప్పాలని చేనేతలకు చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం పిలుపునిచ్చారు. గురువారం గట్టుప్పలలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. చేనేత మిత్ర కింద నెలకు జియోట్యాగ్ కలిగిన ప్రతి కుటుంబానికి 3,000 కార్మికులకు వచ్చేవని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిలిపివేసిందన్నారు. అలాగే నెలకు 4000 లబ్ది చేకూరే త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని కూడా ప్రభుత్వం నిలిపివేయాలని చూస్తుందని ఆరోపించారు. మేనిఫెస్టోలోని హామీలన్ని ఏమయ్యాయని విమర్శించారు.కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలో జవాబు చెప్పి ఓటు అడగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అవ్వారిగీత శ్రీనివాస్, ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్, బండారు చంద్రయ్య, పున్న కిషోర్, చిలుకూరి అంజయ్య, తిరందాస్ ఆనంద్, దోర్నాల అమరేందర్, మోద్గు శంకర్‌రెడ్డి, కర్నాటి అబ్బయ్య, యాదయ్య, జెల్లఅంజయ్య, కర్నాటి వెంకటేశం, నారని జగన్, జూలూరి పురుషోత్తం, పెదగాని శ్రీను, పున్న ఆనంద్, నేలంటి వెంకటేశం. తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

### మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని రఘు వీర్‌రెడ్డి నివాసంలో వేములపల్లి మండలానికి చెందిన జిల్లా బీఆర్ఎస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరి రెడ్డి వేములపల్లి మండలం రావుల పెంట గ్రామ మాజీ సర్పంచ్ దొంతిరెడీ వెంకట్ రెడ్డి మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి మాజీ సర్పంచ్ వంగాల నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వర్యులు కుందూరు జానారెడ్డి, నల్లగొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

## సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-నాంపల్లి**

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుని కాంక్షిస్తూ గురువారం నాంపల్లి మండలం పస్నూనూరు, నామనాయక్ తండాలలో డోరు పోస్టర్లు వేసి కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. పేదల పక్షాన నిలిచి పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలని కోరారు. ఎర్రజెండా అధికారంలో ఉన్న కేరళలో అభివృద్ధి చేశామని, విద్యా రంగం అభివృద్ధి జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య పంబాల లక్ష్మయ్య, రెడ్డి మల్ల గోవింద్, గీత పాల్గొన్నారు.

## ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం

**నవతెలంగాణ-నాంపల్లి**

కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గురువారం మండలంలోని తుమ్మలపల్లి, రేవల్లి, మేల్లవాయి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి(రాజు), శీలం జగన్మోహన్ రెడ్డి, తుమ్మలపల్లి చంద్రారెడ్డి, కొండ్రెడ్డి వెంకటయ్య, బట్టు శ్రీను యాదవ్, బట్టు జగన్ యాదవ్, బట్టు శ్రీశైలం, మేకల రాములు, మేకల కొండలు, కృష్ణారెడ్డి, బట్టు గిరీ, కపిపాక రామస్వామి, వంగూరి చంద్రయ్య, సాయిలు పాల్గొన్నారు.

## రఘువీర్ రెడ్డి గెలుపు కోరుతూ ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ ఆంజనేయ స్వామి ఆలయంలో కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నందికొండ మున్సిపాలిటీ లోని 2, 3వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మండుటెండలో ఎన్నికల ప్రచారం

**నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్**

కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం మండలంలోని సుంక్షాల తండాలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కెళావతి నగేష్ నాయక్ మండుటెండలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి రఘువీర్రెడ్డిని గెలిపించాలని గురువారం ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కెళావతి తావు నాయక్,పాల్తి లాలు నాయక్, కొడావత్ రూప్లా నాయక్, రమావత్ అన్న నాయక్, దేవ్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలి

### సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

**నవతెలంగాణ-చింతపల్లి**

ఇండియా కూటమి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘు వీర్‌రెడ్డిని గెలిపించాలని సీపీ ఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. గురువారం మండ లంలోని కుర్మపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల ప్రదేశంలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలకోసం, కార్మికుల పక్షాన ఎర్రజెండా నిలుస్తుందని అన్నారు. ఎర్రజెండా అధికారంలో ఉన్న కేరళలో అభివృద్ధి చేశామని, విద్యా అభివృద్ధి జరిగిందని అన్నారు. మతం పేరుతో ఓట్లు అడుగుతున్న బిజేపీ నీ ఓడించాలని ఇండియా కూటమి భాగస్వామి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డికి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు మండల కమిటీ సభ్యులు లక్ష్మమ్మ, అమృతం యాదయ్య పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

**నవతెలంగాణ-చింతపల్లి**

కాంగ్రెస్‌ంతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం నిర్వహించిన కాంగ్రెస్ ఇంటింటి ప్రచా రంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ కురుమేటి బజారు, గౌని జంగయ్య గౌడ్ రాటకొండ నరేంద్ర ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణ గౌడ్, బుర్రి యాదయ్య గౌడ్, అనంతుల వెంకటయ్య గౌడ్, ముద్దం శేఖర్ గౌడ్, గోరటి సాలయ్య ,తేరేటిపల్లి శేఖర్ మహిళలు ఉన్నారు.

## బీఆర్ఎస్ మాయ మాటలు నమ్మొద్దు: ఎమ్మెల్యే

**నవతెలంగాణ-దేవరకొండ**

బీఆర్ఎస్ పార్టీ మాయమాటలు చెపుతూ ప్రజల మధ్యలో తిరుగుతూ అబద్ధపు ప్రచారాలు చేస్తూ ఓటు అడగడానికి వస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని వ్యవసాయం మార్కెట్లో ఏర్పాటుచేసిన వ్యాపారస్తుల మరియు వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, సీనియర్, యూత్, మహిళ నాయకులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం), కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని 19 వ వార్డు ముత్తిరెడ్డి కుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలపై భారాల మోపి జీవించలేని పరిస్థితిలోకి తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లౌకికవాద పార్టీలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ ప్రధాన కార్యదర్శి పల్లా భిక్షం , డబ్బికార్ రఘు, జానయ్య జంగమ్మ, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చనగోని యాదగిరి, కుమ్మరి శ్రీకాంత్, బెజ్జం నాగరాజు, నాగరాజు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..**

కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ కోరారు బుధవారం మిర్యాలగూడ పట్టణంలో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోరుతూ చిరు వ్యాపారులను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్కల సురేష్, దామరచర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ నాయక్, పట్టణ యువజన కాంగ్రెస్ పోలిశెట్టి అజయ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఇరుగు సతీష్,యువజన కాంగ్రెస్ నాయకులు విజయ్ యాదవ్ సురేష్ నాయక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు'

**నవతెలంగాణ- కొండమల్లేపల్లి**



కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందు తాయని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు ,ఎంపీటీసీ వసుకుల తిరుపతమ్మ కాశయ్య, ఉపసర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్, సుధాకర్, తోటపల్లి వెంకటయ్య, తోటపల్లి కృష్ణయ్య, అందుగుల లింగయ్య, వెంకటయ్య తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పరడలో ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-కట్టంగూర్**



మండలంలోని పరడా గ్రామంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపిం చాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అంతకుముందు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలను జహంగీర్‌కు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు.ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండంపెల్లి సత్తయ్య, పెంజర్ల సైదులు,దండంపల్లి సరోజ, కట్టబక్కయ్య, జాల రమేష్, గుడుగుంట్ల రామకృష్ణ, కొండూరు సత్తయ్య రవీందర్, అయ్యన్న పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం

**నవతెలంగాణ-చింతపల్లి**

గురువారం చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన ఇడమోని తిరుపతమ్మ వెంకటయ్య గార్ల కూతురు దీక్షిత నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-మర్రిగూడ**



భువనగిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుకై గురువారం మండలంలోని కుదాబాక్షపల్లి గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ మాధగోని రాజు,గండు యాదయ్య,పల్లె మహేందర్,దూసరి లక్ష్మయ్య, మైలారపు రాజు,రమావత్ నరేష్,దూసరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 11 నుండి 13 వరకు బల్క్ ఎస్ఎంఎస్ లపై నిషేధం

**కలెక్టర్ హరిచందన దాసరి**

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**



ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్‌ల పై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని,రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని హెచ్చరించారు. ఈ విషయాన్ని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.

## 'కాంగ్రెస్ మోసాలపై ఓటుతో దెబ్బ కొట్టాలి'

**నవతెలంగాణ-దేవరకొండ**



అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల లో ఓటుతో దెబ్బ కొట్టాలని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తూర్పుపల్లి, పాతల వత్ తండాలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల సమన్వయ కర్త రేగటి మల్లికార్జున్ రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మండల అధ్యక్షులు టీవీ యాన్ రెడ్డి, నాగవరం నరేందర్ రావు, నాగవరం ప్రభాకర్ రావు,నాగవరం వెంకటేశ్వర్ రావు,నాగవరం మహేష్ రావు, జెల్ల రేణు గౌడ్, నూతనగంటి గోపాల్, పాత్లవత్ దార్గు నాయక్, పాత్లవత్ లక్ష్మణ్, బొడ్డుపల్లి కృష్ణ, వెంకటయ్య, ఆంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే ప్రజలు..**

నియోజకవర్గంలో ఇతర పార్టీలకు నాయకులు పోయినంత మాత్రాన ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో దేవరకొండ చింతపల్లి మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు దేవరకొండ, చింతపల్లి మండలంలో రోడ్డుషో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నాణ్యమైన బంగారు ఆభరణాలు అందించాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



వినియోగదారులకు నాణ్యమైన బంగారు ఆభరణాలు అందించి వారి నమ్మకాలను పొందాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్‌రోడ్‌లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ నూతన షోరూమ్‌ను సతీమణితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. బంగారం అండ్ డైమండ్‌లో మోసాలు ఎక్కువగా జరుగుతాయని ప్రజల్లో అపనమ్మకం ఉంటుందని తెలిపారు. వినియోదారులకు నమ్మకమైన నాణ్యమైన బంగారు ఆభరణాలు అందించాలని సూచించారు. బంగారు ఆభరణాలపై తరుగు చార్జీలు తగ్గింపు చేయడం వినియోగదారులకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. అధునాతన డిజైన్లతో ఆభరణాలు అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణలో 21వ బ్రాంచ్‌గా మిర్యాలగూడలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి అహ్మద్, ఇండియన్ రిటైల్ హెడ్ సిరాజ్ జోనల్ హెడ్ షరీఫ్ శాలీబ్ షోరూం నిర్వాహకులు సంతోష్ వంశీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు అండగా కాంగ్రెస్

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అనేక పోరాటాల్లో పాల్గొన్న తొలి ,మలి దశ ఉద్యమకారులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకులు రాయపూడి వెంకటనారాయణ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు రాయపూడి స్వరాజ్యలక్ష్మిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి ఆమె మాట్లాడారు.అదేవిధంగా ఎమ్మెల్యే సమక్షంలో నడిగూడెం ఎంపీపీ యతాకుల జ్యోతి మధుబాబు పార్టీ కండువా మెడలో వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యంకొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయండి

- రైతు సేవాసహకార సంస్థ జిల్లా అధికారి పద్మ

నవతెలంగాణ-తుంగతుర్తి



వర్షాలు వచ్చే సూచనలు ఉన్నందున వాతావరణంలో మార్పులు ఏర్పడుతున్న దృష్ట్యా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతు సేవాసహకార సంస్థ జిల్లా అధికారి ఎస్.పద్మ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఈ మేరకు ఆమె రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని తొందరగా కాంటాలు వేసి వెంటనే లారీల ద్వారా ధాన్యాన్ని తరలించాలన్నారు. రైతులకు సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ కుమార్, సీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# భీంరెడ్డి నర్సింహారెడ్డి జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-తుంగతుర్తి

భూమికోసం,భుక్తి కోసం,పేద ప్రజల విముక్తి కోసం నిరంతరం పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు భీమ్ రెడ్డి నర్సింహారెడ్డి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ అన్నారు.గురువారం మండలపరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సింహారెడ్డి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ మేరకు పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పేదల పక్షాన నిలబడి తన జీవితాంతం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన గొప్ప యోధులు భీంరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర నర్సింహారెడ్డిదన్నారు.25 ఏండ్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా జీవితంలో మచ్చలేని కమ్యూనిస్టు నాయకునిగా పేరుపొందారని తెలిపారు.సామాజిక న్యాయం లక్ష్యంగా రాజ్యాధికారం కోసం రాజీలేని పోరాటం సాగించాలన్నారు.1996లో లక్ష మందిని సమీకరించి సూర్యాపేట పట్టణంలో భారీ ప్రదర్శనను నిర్వహించిన ఘన చరిత్ర నరసింహారెడ్డిది అన్నారు.ఏడు దశాబ్దాలకు పైగా ప్రజా ఉద్యమాల్లో దిగ్గజంగా వెలుగొందిన భీంరెడ్డి నరసింహారెడ్డి ఆకలిదప్పికలు,అసమానతలు లేని,సమసమాజం నిర్మించాలని నిరంతరం తపించారన్నారు.నేటి యువత భీంరెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు శంకర్‌రెడ్డి,పులుసు సత్యం, దండా వెంకట్‌రెడ్డి, వేల్పుల వెంకన్న నర్సింగరావు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ధర్మానాయక్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు,మాజీ జెడ్పీటీసీ తాటి విజయమ్మ, మాజీ ఎంపీటీసీ విత, లక్ష్మయ్య, చంద్రయ్య, మల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు.



# 48 గంటల నిబంధన అమలు

- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట



పార్లమెంట్ ఎన్నికల సమయం సమీపిస్తున్నందున రానున్న 72 గంటలు ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తామని, ఈనెల11వ తేదీ నుండి ఎన్నికల రోజైన 13వ తేది వరకు ముందస్తుగా జిల్లావ్యాప్తంగా 48 గంటల నిభందనలు పటిష్టంగా ఉంటాయని ఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు.గురువారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరగనున్న రోజు ముందు 48 గంటల నుండి నిబంధనల ప్రకారం స్థానికేతరులు, ఓటర్లు కానివారు గ్రామాల్లో, వార్డుల్లో, కాలనీల్లో ఆశ్రయం తీసుకుని ఉండవద్దని పేర్కొన్నారు.హోటళ్లు, లాడ్జిల్లో కొత్త వ్యక్తులను ఉండనివ్వవద్దని, కొత్త వ్యక్తులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించవద్దని కోరారు.144 సెక్షన్ అమలులో ఉంటుందని, సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతి లేదని చెప్పారు. 5 మంది కంటే ఎక్కువగా గుంపులుగా చేరవద్దన్నారు.ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయవద్దని సూచించారు. ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు సైతం మూసివేయాలన్నారు. ఎక్కడ కూడా మద్యం అమ్మవద్దని కోరారు. ప్రచారం ముగిశాక ఓటరు కానీ వారు నియోజకవర్గంలో ఉండవద్దని, ఓటర్లను గుంపులుగా వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తరలించడం నేరం అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద మొబైల్స్, వాకిటాకీలలో ప్రచారం చేయవద్దన్నారు.పోలింగ్ బూత్ లోపల ఓటు వేసే ప్రక్రియను ఫొటోలు, వీడియోలు తీయొద్దన్నారు.నిలో భాగంగా 72 గంటల ముందు నుండి ముమ్మరంగా పోలీసు తనిఖీలు నిర్వహిస్తూ గ్రామాలు, పట్టణాలు, వార్డ్ నందు నిశితమైన నిఘా ఉంచుతున్నామని తెలిపారు. కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పారామిలిటరీ సిబ్బందితో ఏరియా డామినేషన్, ఫ్లాగ్‌మార్చ్‌లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.ఎఫ్ఎస్‌టీ,ఎస్ఎస్‌టీ టీమ్స్ విధుల్లో విధుల్లో ఉంటారని, రక్షణ కోసం పోలీసు బలగాలు పెంచడం జరుగుతుందన్నారు.మద్యం అమ్మకాలు జరగకుండా ఎక్సైజ్‌శాఖ చర్యలు తీసుకున్నారని,అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్‌లలో తనిఖీలు పకడ్బందీగా ఉంటాయన్నారు.

## ప్రజాసేవకే అంకితమైన జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-తిరుమలగిరి



ప్రజాసేవకే అంకితమైన సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ. జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు కోరారు. గురువారం మండలపరిధిలోని తాటి పాముల గ్రామంలో జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీగా వ్యవహరించే నాయకులే పార్లమెంట్‌కి వెళ్లాలని అలాంటి వాళ్లని ప్రజలు ఎన్నుకోవాలని సూచించారు.70 ఏండ్లుగా దేశాన్ని పాలిస్తున్న పాలకులు దేశ ప్రజల సంపదను లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నారని మండిపడ్డారు.దోచుకున్న డబ్బులను ఓట్ల కొరకు ప్రజలకు తాయిలాల రూపంలో ఇస్తూ అధికారాన్ని దక్కించుకుంటే పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నాళ్లకు న్యాయం జరగదని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బున్నోడి గుప్పిట్లో ప్రభుత్వం ఉంటే ఆస్తిపరులకే మద్దతుపలుకుతారని, ఇన్నాళ్లుగా పార్లమెంట్‌లో, అసెంబ్లీలలో అదే జరుగుతుందని, దానికి చరమగీతం పాడాలంటే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

**సీపీఐ(ఎం)లో 13 కుటుంబాలు చేరిక**

మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన షేక్ మైబూబి, షేక్ నబీసాబ్,షేక్అబ్బాస్‌బి,షేక్ సోనీ,షేక్ రజియా, షేక్ యాకూబ్ అలీ, షేక్‌పాషా, షేక్ మైబూబ, షేక్ సైదులు, షేక్ సలీమా, షేక్ మైలాబీ, షేక్‌గౌసియా, షేక్‌మదార్ వివిధ పార్టీలకు రాజీనామా చేస సీపీఐ(ఎం), ప్రజాసంఘాలలో చేరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు భూపతి వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు సలీంసర్కార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, జీఎంపీఎస్ జిల్లాఅధ్యక్షులు కడెంలింగయ్య, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బందెల అబ్రహం, నాయకులు రాయలరాజ్‌కుమార్,కోల యాదగిరి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-మునగాల



బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం మండలకేంద్రంలో ఆపార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త కటికం సత్తయ్యగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. హామీలను అమలు చేయకపోగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేస్తేనే ఈ పథకాల అమలు చేస్తామని ప్రజలను బ్లాక్ మెయిల్ చేయడం విడ్డూరంగా వుందన్నారు.అంతకుముందు కలకోవ గ్రామంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్,పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేశ్, మునగాల,తాడ్వాయి సొసైటీ చైర్మెన్లు కందిబండ సత్యనారాయణ,తొగరు సీతారాములు, పార్టీ మండల కార్యదర్శి ఎలక వెంకట్ రెడ్డి, పార్టీ మునగాల గ్రామశాఖ అధ్యక్షులు ఉదుంకృష్ణ,నాయకులు ఎల్‌పీ రామయ్య, నర్రా ఇంద్ర శేఖర్‌రెడ్డి, ఎల్.వెంకయ్య,నల్లపాటి నాగరాజు,నాగిరెడ్డి,చీకటి వెంకటేశ్వర్లు,ఎల్.నాగబాబు,వసంతకుమార్ పాల్గొన్నారు.

## బీజేపీ బందీఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



బీజేపీ కబంధహస్తాల నుండి దేశాన్ని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ సిద్ధం కావాలని ఎస్‌కేఎం రాష్ట్ర నాయకులు పల్లె వెంకట్‌రెడ్డి, కంబాల శ్రీనివాస్, కొపోజు సూర్యనారాయణ, శీలం శ్రీనివాస్,జడ శ్రీనివాస్, పాశం రామరాజు కోరారు.గురువారం నాయకులు దుగ్గి బ్రహ్మం అధ్యక్షతన సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహి ంచిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావుల వ్యతిరేకి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు.వ్యవసాయ నల్లచట్టాలను మోడీ రద్దు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. నల్లగొండ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో మామిడి నర్సయ్య, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, జక్కుల రమేష్, రేపాకుల మురళి, జక్కుల వెంకటేశ్వర్లు,పంగావెంకటి,శీలం సాంబయ్య, చిన్నంవీరమల్లు, రేపాకుల వీరస్వామి పాల్గొన్నారు.

## చామలను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-నాగారం

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్యయాదవ్ అన్నారు.గురువారం మండలపరిధిలోని పసునూరు గ్రామంలో ఉపాధిహామీ పనులు నిర్వర్తిస్తున్న కూలీల దగ్గరకు ప్రచారంలో భాగంగా వెళ్లి డమ్మీ ఈవీఎం ప్యాడ్‌లను చూపిస్తూ చేతి గుర్తుపై ఓటు వేయాలని సూచించారు అనంతరం మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన రాహుల్ గాంధీ కుటుంబీకులను గుర్తుంచుకొని అందరి చేతి గుర్తుపై ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏగూరి మంజుల, కాంగ్రెస్ మండల నాయకులు కమటం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తూరువెంకటయ్య కాంగ్రెస్ నాయకులు నరాల నాగయ్య, వీరయ్య చిత్తలూరి సోమయ్య,తొడుసు లింగమల్లు,ఫత్తేపురం సతీష్, ఫత్తేపురం రవి,షేక్‌ఉస్మాన్ పాల్గొన్నారు.

## బీజేపీని ఓడిస్తేనే రాజ్యాంగ పరిరక్షణ

నవతెలంగాణ-నాగారం

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడిస్తేనే దేశంలో రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లాంల యాదగిరి అన్నారు.గురువారం మండలంలోని నర్సింహులగూడెంలో విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈసమావేశంలో ఎల్లాంల వెంకన్న, నర్సింగ్ అంజయ్య, నితిన్‌కుమార్, ముఖేష్, సత్తయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకురాలు శంకరమ్మ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్



బీఆర్ఎస్ నాయకురాలు, మలిదశ ఉద్యమ తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్‌చారి తల్లి కాసోజు శంకరమ్మ గురువారం ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు, ఈ సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు,

## సొంతగూటిలోకి పాలబిందెల శ్రీనివాస్

నవతెలంగాణ-మద్దిరాల

బీఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకులు, మాజీ యువజన కాంగ్రెస్ ,మండల అధ్యక్షుడు పాలబిందెల శ్రీనివాస్ గురువారం శాసన సభ్యులు మందుల పామేలు,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు,గ్రామ శాఖ అధ్యక్షుడు శ్యామ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన వెంట పోలుమళ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో ఆదిరెడ్డి,ఆకుల వెంకటేశ్వర్లు, ఉప్పల లింగయ్య,పాలబిందెల లింగస్వామి, వోలాద్రి ఉపేందర్‌రెడ్డి,సాదం సుధాకర్‌రెడ్డి, ఎర్రబోయిన వెంకన్న, దండికోరెల్లి, గుర్రాల బాబు, మంద సోమిరెడ్డి,నర్ల వెంకట్‌రెడ్డి, జటంగి వెంకన్న,శేరి రాంరెడ్డి, షేక్ మొగల్‌సాబ్ ,షేక్ యాకూబ్, ఆకుల పెద్దఉప్పలయ్య, శేరి లింగారెడ్డి, శేరి ఉప్పల్‌రెడ్డి, కొత్తపల్లి వెంకన్న ఉన్నారు.

## కొక్కిరేణిలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మునగాల



మండలంలోని కొక్కిరేణి గ్రామంలో గురువారం సీపీఐఎం కాంగ్రెస్‌ల ఆధ్వర్యంలో ఇండియా కూటమి నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు నందిగామ సైదులు, రావులపెంటవెంకన్న, బ్రహ్మం, చిన్న సై దులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటువజ్రాయుధం

- ఆర్డీవో సూర్యనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం లాంటిద,ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల్లో నేపథ్యంలో పట్టణంలో ఖమ్మంక్రాస్ రోడ్డు నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు అన్ని శాఖల అధికారులతో పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిష్పక్షపాతంగా, ప్రలోభాలకు గురికాకుండా వినియోగించుకున్నప్పుడే బంగారు వ్యవస్థను రూపొందించుకోగలమన్నారు.ఎక్కడ ఉన్న ఓటు వేయడం మాత్రం మరవకూడదన్నారు.ర్యాలీలో ఓటు హక్కు జన్మ హక్కు అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్లు సాయిగౌడ, రవికుమార్, ఆంజనేయులు, ధృవకుమార్, ఎంఈఓ సలీం షరీఫ్, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిలుకూరు

ఎంపీ ఎన్నికలలో భాగంగా మండలవ్యాప్తంగా గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని ఉధృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీకి చెందిన బానోతు కృష్ణ మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు బాణావత్ భారతి, నాగమణి, మలుసూరు శ్రీనివాస్,రాము, లచ్చీరామ్, సైదులు, బాలకోటి హత్య పాల్గొన్నారు.

**కోదాడరూరల్ :** పదేండ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రజలకు చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్‌రావు అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మున్సిపాలిటీ పరిధిలో ని 3, 18 వార్డుల్లో కౌన్సిలర్లు సామినేని.నరేష్, కర్రి.శివ,సుబ్బారావు మిత్రపక్షాల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీడెలిగేట్ చింతకుంట్లలక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్‌చైర్మెన్ సామినేని ప్రమీల, ముత్తవరపు పాండురంగారావు,ఎర్నేని బాబు,పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కౌన్సిలర్లు సామినేని నరేష్, కర్రి శివ సుబ్బారావు,సీపీఐ నాయకులు బొల్లు ప్రసాద్, నెమ్మది దేవమణి, అనురాధ, జగన్నాథరెడ్డి, కంబాల రంగా, కంబాల ప్రసాద్, కల్పన, శ్రీనివాస్, కత్తి సుధారెడ్డి,శివారెడ్డి పాల్గొన్నారు.

**మునగాల:** మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి కోరారు. అనంత రం గ్రామానికి చెందిన బీఆర్ఎస్,బీజేపీ కార్యకర్తలు లచ్చిమల్ల శోభన్‌బాబు, గోపతి ఆశయ్య,తోళ్ల రాంబాబు, జిల్లేపల్లి రామకృష్ణ,కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు,మండల ప్రధానకార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కీత రమేష్, గ్రామశాఖ అధ్యక్షలు బిట్టు వెంకన్న, సతీష్‌రెడ్డి,నరేష్, సాంబయ్య, తొగరు విజయ్, సాయి,బద్రి,సురేష్,న ర్సయ్య,సుధాకర్,పాల్గొన్నారు.

## 'బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధి'

నవతెలంగాణ-మోతె

బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధి అని కోదాడ నియోజకవర్గ నాయకులు పచ్చిపాలవేణు యాదవ్ అన్నారు గురువారం మండల పరిధిలోని నామవరం రాఘవాపురం గ్రామాలలో గడపగడప తిరుగుతూ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ప్రచారం నిర్వహించారు ఈ ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు, సీనియర్ నాయకులు ఆరే లింగారెడ్డి, మిక్కినేని సతీష్,శంకర్‌నాయక్ పిట్టల ,నగేష్,రాఘవపురం మాజీ సర్పంచ్ గుండాల గంగులు, కృష్ణ, రాపర్తి పుల్లయ్య, మట్టిపల్లి సైదులు, పజ్జూరి ప్రవీణ్, విక్రం పాల్గొన్నారు.

## పార్టీకి పనిచేసే వారికి సముచితమైన స్థానం: రమేశ్‌రెడ్డి

- కాంగ్రెస్ చేరిన డాక్టర్ రామ్మూర్తియాదవ్,మాజీ కౌన్సిలర్ గాయత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్‌లో పనిచేసే వారికి భవిష్యత్‌లో సముచితమైన స్థానం లభిస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామ్మూర్తియాదవ్,మాజీ కౌన్సిలర్ గాయత్రి ఆధ్వర్యంలో 200 మంది గురువారం రమేశ్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సంద ర్భంగా రమేశ్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.దేశ భవిష్యత్తును మార్చే ఎన్నికలు రాబోతున్నాయని నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 14 నుండి 15 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయం జోస్యం చెప్పారు.చేరిన వారిలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గాయం కర్నాకర్‌రెడ్డి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొల్లెద్దు వినయ్, తదితరులతో పాటు 250 మంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీఉల్లా,వెలుగు వెంకన్న,ఎడ్ల గంగాభవాని,నామఅరుణ,ధరావత్ లీలావతి, లింగానాయక్, జ్యోతి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తిరుమలగిరి మండలకేంద్రానికి చెందిన కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని ఏ.కీర్తిప్రియ ఎస్సెస్సీ -2024 ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకుగాను గురువారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సి.వెంకట్రావు, జిల్లా విద్యాధికారి కే. అశోక్ ల చేతుల మీదుగా విద్యార్థినికి ప్రత్యేక సన్మానం చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇంకా మంచి మార్కులు సాధించి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని విద్యార్థినిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య, కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ బత్తిని నగేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఎస్సీ శ్మశానవాటికను పరిరక్షించాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండలకేంద్రంలో ఎస్సీకాలనీకి ఆనుకొని ఉన్న గోవిందకుంటలో ఉన్న ఎస్సీ శ్మశానవాటికను పరిరక్షించాలని కాలనీవాసులు కోదాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో గురువారం ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసి అడ్వకేట్ దిరిశనపు దావీదు మాట్లాడుతూ తరతరాలుగా గోవిందకుంటలో ఎస్సీలు మరణానంతరం జరిగే కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.కొందరు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని, ఉపాధిహామీ చట్టం ద్వారా మట్టిని ట్రాక్టర్‌ల సహాయంతో తరలిస్తున్నారని తెలిపారు.మట్టిని తరలించడం ద్వారా రానున్న రోజుల్లో మట్టి తీయగా ఉన్న గుంటలలో నీరు చేరి శ్మశానవాటిక కనుమరుగే అయ్యే అవకాశం ఉందన్నారు.వెంటనే అధికారులు స్పందించి మట్టి తవ్వకాలను నిలిపివేసి స్మశాన వాటికను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నం వెంకటేశ్వర్లు, నకిరేకంటి కరుణాకర్, కొత్తపల్లి ఉపేందర్ ,కస్తాల సోము, మందసందీప్, కొండ్రు అజిత్ ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ప్రగతి

- విద్యాబోధనలో గుణాత్మక మార్పులు తెచ్చాం
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



విద్యతోనే ప్రగతని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యానందించి జిల్లాలో మంచి ఫలితాలు సాధించామని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.జిల్లాలో పదిలో ప్రత్యేక తరగతులు చేపట్టి నాణ్యమైన విద్యనందించామని, పది పరీక్షలు పకడ్బందీగా చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందాలన్నదే లక్ష్యం కాగా ఆదిశగా ముందస్తు ప్రణాళికతో విద్యాబోధనలో విప్లవాత్మకమార్పులు తెచ్చామని తెలిపారు.ముఖ్యంగా మండల స్థాయి కమిటీలు, జిల్లాస్థాయి ప్రత్యేకాధికారులను నియమించి అన్ని పాఠశాలల్లో విద్యాబోధన విధానాన్ని మరింత మెరుగుపరిచామని తెలిపారు.జిల్లాలో అన్ని పాఠశాలలు, వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని తెలిపారు., జిల్లాలో 354 మంది విద్యార్థులు 10 /10 జీపీఏ సాధించడం అంటే సాధారణ విషయం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మున్ముందు ఇదే తరహాలో ఉత్తీర్ణత శాతం సాధించాలంటే ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేయాలని సూచించారు.రాష్ట్రస్థాయిలో జిల్లా 6 వ స్థానాల్లో నిలిచిందని మున్ముందు రోజుల్లో మొదటిస్థానంలో నిలిచేలా విద్యార్థులకు గుణాత్మక విద్యానందించాలని సూచించారు. జిల్లాలో విద్యార్థులకు మెరుగైన విద్య కోసం 480 కేంద్రాల్లో తనిఖీ చేయించాలని విద్యార్థులు మొదటి, రెండోస్థానాలకు చేరుకున్నారని వివరించారు. నేను కూడా గ్రామీణ ప్రాంతం రైతు కుటుంబం నుండి రావడం జరిగిందని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యాబోధన జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సూర్యాపేట డివిజన్ పరిధిలో మంచి మార్కులు సాధించిన 193 మంది విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో మెమోంటో, శాలుశాలతో ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన విద్యాశాఖ అధికారి అశోక్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏడీ శైలజ, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో స్వచ్ఛందంగా చేరికలు

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్‌పై పూర్తి నమ్మకం,విశ్వాసంతో ప్రజలు పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక 21వ వార్డు కౌన్సిలర్ కట్టే బోయిన జ్యోతి, శ్రీనివాస్ యాదవ్ , టిఆర్ఎస్ పార్టీ 18వ వార్డు అధ్యక్షులు మల్లు జగన్నాథరెడ్డితో పాటు వందమందిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రస్తుతం జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు.రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పగడాల రామచంద్రారెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, మట్టపల్లిరావు, ప్రతాప్‌రెడ్డి, పద్మ, సత్యనారాయణ, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, అచ్యుతరావు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | మే 10, 2024 | www.navatelangana.com

# 11 నుండి మద్యం షాపులు బంద్

నవతెలంగాణ-భువనగిరి

ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 13 వ తేదీన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పురస్కరించుకొని 11 వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి 13 వ తేదీ సాయంత్రం 6.00 గంటల వరకు లేదా పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు, అలాగే జూన్ 4వ తేదీన కౌంటింగ్ పూర్తి అయ్యేంత వరకు జిల్లాలో అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలు బంద్ చేయబడతాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు అనుగుణంగా ఎక్సైజ్ శాఖ అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలను బంద్ చేయడం జరుగుతుందని, దీనిని ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 1951 ప్రజా ప్రాతినిధ్యం చట్టం 135 సి సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు.

# నేడు పుట్టపాకకు తమ్మినేని రాక

- భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌కు మద్దతుగా బహిరంగ సభ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

భువనగిరి పార్లమెంటు సిపిఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ నేడు పుట్టపాక గ్రామంలో బహిరంగ సభ నిర్వహించ నిన్నట్లు ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,మండల శాఖ కార్యదర్శి డోడ యాదిరెడ్డి తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,ఎస్ వీరయ్య మరి కొంతమంది ముఖ్య నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు.నిజం ఏజెంట్లు,దొరలు, భూస్వాముల నుండి పేదలను రక్షించేందుకు కమ్యూనిజం ఉద్యమాన్ని అందుకున్న పుట్టపాక గ్రామానికి చెందిన సుక్క ఆభయ్య మర్రి నర్సిరెడ్డి,నడికుడి శంకరయ్య,బచ్చయ లాంటి అనేక మంది త్యాగదనులకు జన్మనిచ్చిన ప్రాంతం.మునుగోడు శాసనసభ నియోజకవర్గంలోనే మొదటినుంచి పుట్టపాక ప్రజా ఉద్యమాలకు ఆదర్శంగా నిలుస్తుంది.

# బీజేపీని ఓడించేందుకు రైతాంగం సిద్ధం

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీని ఓడించేందుకు దేశవ్యాప్తంగా రైతాంగం సిద్ధంగా ఉందని, రైతు వ్యతిరేక నల్లచట్టాల రద్దు విషయంలో కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయని బీజేపీని ఒంటరి చేద్దామని, సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారత నాయకులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ తెలిపారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం) కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు వ్యతిరేక బీజేపీ వ్యతిరేకిద్దాం, శిక్షిద్దాం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 13న జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో రైతాంగం బిజెపిని ఓడించేందుకు సిద్ధం కావాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) అఖిలభారత నాయకులకి పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలో ఉన్న ఈ పదేండ్ల కాలంలో రైతులు, వ్యవసాయ కూలీలు, దినసరి కూలీలు 4.26 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని



ఆరోపించారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడాల బిక్షపతి, చిరబోయిన రాజయ్య అంతకు ముందు జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్, రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉప్పలయ్య, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి పంజాల మురళి, ఏఐకేఎంఎస్ నాయకులు బాల మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, కలుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుపటీ వెంకటేష్ ,అరుణోదయ జిల్లా నాయకులు నెమలి అంజిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రైతుకూలి సంఘం నాయకులు బుగ్గ నవీన్, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, యాదగిరి నాయకులు పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారం..**

మండలంలోని టంగుటూరు గ్రామంలో సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పని చేసే కూలీల దగ్గర కి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల సాగర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఈశ్వర్ రావు, కిషోర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ , మండల కార్యదర్శ వర్గ సభ్యులు జూకంటి పౌలు, మండల నాయకులు దాసి శంకర్, మడి పల్లి ఉప్పలయ్య, కూరాకుల మల్లిఖార్జున్, బోడ హనుమంత్, చిట్యాల పవన్, దూపటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పరిరక్షణకు సీపీఐ(ఎం)ని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఉపాధిహామీ చట్ట పరిరక్షణ కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని నమాత్ పల్లి, బండసోమవారం, ముస్త్యాలపల్లి, వీరవెల్లి గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల వద్ద, అమాలి కార్మికుల దగ్గర జహంగీర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం పోరాటాలు చేసి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని , సమాచార హక్కు చట్టాన్ని, మూడు హక్కుల చట్టాన్ని భూ సేకరణ చట్టాన్ని , కార్మికుల చట్టాలను మార్చి కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా నూతన చట్టాలను తీసుకురావడానికి బిజెపి ప్రభుత్వం నిరంతరం ప్రయత్నం చేస్తుందని అన్నారు. వాటి రక్షణకోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)




అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు ఎల్లంల వెంకటేష్ ,జిట్టా అంజిరెడ్డి,సిలివేరు ఎల్లయ్య ముస్త్యాలపల్లి శాఖ కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, యాదగిరి, మండల నాయకులు వడ్డెబోయిన వెంకటేష్,యాదమ్మ , బుచ్చమ్మ, సుగుణమ్మ ,అండమ్మ, చంద్రమ్మ, మనమ్మ పాల్గొన్నారు.

# పార్టీలు మారుతున్న వారిని ప్రజలు నమ్ముతారా..?

- మద్దతు తెలిపినా.. ఓటు వేస్తారా అనే సందేహం

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రస్తుతం చాలామంది నాయకులు తమ వ్యక్తిగత అవసరాలు, పార్టీలో సరైన ప్రాధాన్యత లేదని పార్టీలు మారుతున్నారు. వారు పార్టీ మారినా తమకున్న కేడర్‌ను మెప్పించగలుగుతారా అన్నదే ప్రశ్నార్థకంగా మారింది. గతంలో ఎడమొఖం పెడమొఖం ఉన్నా పలు పార్టీల నాయకులు సైతం అధిష్టానం సూచనలతో కలిసి పని చేస్తున్నందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో కంటే ఈసారి ఎన్నికలు నువ్వా.. నేనా అన్నట్టుగా పోటాపోటీగా ఉండడంతో పేరు ఉన్న నాయకులను పలకరింపులతో ఫిదా చేస్తున్నారు.



**చేరికలు పనికొచ్చేనా..?**

ప్రస్తుతం ఉదయం ఒక పార్టీలో చేరిన వారు సాయంత్రానికి మరో పార్టీలో చేరుతున్న పరిస్థితులు ఉన్నాయి. పూటకో పార్టీ మారుతున్న నాయకులు ఇచ్చిన మాట ప్రకారం ఓటు వేస్తారా లేదా..? అనేది ప్రశ్నార్థకంగా మారింది. మారుతున్న పరిస్థితులను అనుగుణంగా ప్రజలు కూడా ఎవరిని నిరాశపర్చకుండా అందరికీ మద్దతు తెలుపుతున్నారు. చివరికి ఎవరి ఓటు వేస్తారనేది తెలియడం లేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై అవగాహన పెరగడంతో వారికి నచ్చిన వారికే ఓటు వేస్తారన్నది నమ్మలేని నిజం.

**కనిపించని హంగూ ఆర్భాటాలు..**

ఎంపీ ఎన్నికలంటున్నరు.. మరీ మందు విందు లేదు.. అని చాలామంది నాయకులకు మందుబాబుల నుంచి ప్రశ్నలు ఎదురవుతున్నాయి. పల్లెల్లో నాయకుల ప్రచారం చేసేందుకు ముందుకు రాకపోవడంతో ఇది కూడా కారణంగా మారుతోంది. శాసనసభ ఎన్నికల్లో మద్యం జోరుగా సరఫరా కావడంతో.. మందుబాబులందరికీ ప్రచారం జరిగినన్ని రోజులు పండుగలా సాగింది. స్థానికంగా బాధ్యతలు తీసుకున్న నాయకులు ఇంటికొచ్చి మరీ మద్యం సీసాలను అప్పగించి వెళ్లారు. ఇప్పుడేమో అంతా స్తబ్దుగా ఉంది.

**సంఘాల వారిగా సమీకరణలు..**

ప్రధాన పార్టీల నాయకులు గ్రామాల్లో కుల సంఘాల వారిగా కలుస్తూ.. కులం ఓట్లు గంపగుత్తగా తమకే వేసేలా వారిని ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కుల సంఘాల నాయకులకు వారి కోరిన కోరికలకు హామీలు ఇస్తున్నారు. తాము గెలవగానే మీ హామీలను పూర్తి చేస్తామని ఒప్పందాలు చేసుకుంటున్నారు.

మే 13న జరగనున్న ఎన్నికలకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ప్రచారానికి ఈనెల 11 వరకు మాత్రమే చేయాల్సి ఉంది. ఇప్పటిదాకా పల్లెలోకి అభ్యర్థులు రాలేదు. ఆయా పార్టీల అగ్రనేతలు జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాలతో పాటు పెద్ద గ్రామాలకే తమ ప్రచారాన్ని పరిమితం చేస్తున్నారు. అందాల్సినవి అందకపోవడం వల్లే ప్రచారం మూగబోయిందనే చర్చ గ్రామాల్లో హోరెత్తుతోంది.

# మరో 48 గంటల్లో ముగియనున్న ప్రచార హోరు

నవతెలంగాణ-భువనగిరి

మరో 48 గంటల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగియనున్నది. దీంతో ప్రచార హోరు మైకుల నినాదాలు రోడ్షోలు బహిరంగ సభలకు బైకు ర్యాలీలకు ముగింపు పలకనున్నది. ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ మూడవ దశ ఎన్నికలు జరగనున్నాయి అందులో భాగంగా 11వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగియనున్నది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పెద్ద ఎత్తున భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో వందలాది కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఓటుకు రూ. 2000 నుండి రూ 4000 వరకు ధర పలికింది. ద్వితీయ శ్రేణి నాయకులు అందిన కాడికి దండుకున్నారు. భువనగిరి పార్లమెంట్లో సిపిఎం మీద ఇతర పార్టీ వాళ్ల సభకు ఒక్కొక్క వ్యక్తికి రూ. 300 ఇచ్చి తీసుకువచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. అందులో 100 రూపాయలు నొక్కేసి రూ. 200 మాత్రమే ఇచ్చినట్లు మహిళలు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రచారం హెూరు పెరిగినప్పటికీ ఓటర్ నాడీ మాత్రం పట్టలేక పోతున్నారు ఏ ఏరియాలో ఎన్ని ఓట్లు వస్తాయో సరిగా అంచనా వేయలేకపోతున్నారు. అభ్యర్థులు మేకపోతు గాంభీర్య ప్రదర్శిస్తున్నప్పటికీ వారి గుండెల్లో గుబులు మాత్రం ఉంది. పంచిన డబ్బుల మటుకు ఓట్లు వేస్తారా వెయ్యరా అని డబ్బులు పంచిన నాయకులు తలలు పట్టుకుంటున్నారు. నిరాశలో కార్యకర్తలు ఉన్నారు ద్వితీయ శ్రేణి నాయకులు మాత్రమే డబ్బులు తీసుకుంటూ తమకు రోజువారి ఖర్చులు ఇవ్వడం లేదని వాపోతున్నారు.

**వ్యక్తిగత విమర్శలు చేసుకున్న నాయకులు**

గతంలో ఎన్నడూ లేని విధంగా భువనగిరిలో ఒకరిపై ఒకరు అభ్యర్థులు భూకబ్జా కోర్లంటూ వ్యక్తిగత విమర్శలు చేసుకున్నారు. ఒక అడుగు ముందుకు వేసి వారి సంసార జీవితాన్ని, మత, కుల, ప్రాంత, వివాదాలను ప్రస్తావించారు. సభలలో అభివృద్ధి చేయవలసిన సమస్యలు మాట్లాడలేకపోయారు . సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ తను 35 సంవత్సరాలుగా ప్రజలకు చేసిన సేవలను చేయవలసిన పనులను పోరాటాలను వివరిస్తూ ప్రజల ఆశీర్వాదం కోరారు.

# నేను సిపాయిని.. నువ్వు జంప్ జిలానివి

- బూరపై కిరణ్‌కుమార్ రెడ్డి ఫైర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తాను ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్‌లో సిపాయిగా ఉన్నందుకే ఎంపి సీటు ఇచ్చారని బూర నర్సయ్య మాత్రం జంపు జిలానీగా వచ్చి సీటు తెచ్చుకున్నారని భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదేళ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలన్నారు. బూర నర్సయ్య గౌడ్ బీఆర్ఎస్‌లో ఉన్నట్టు మాట్లాడుతున్నారని ఆయన బీజెపిని దృష్టిలో పెట్టుకొని మాట్లడాలన్నారు. తాను ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకువచ్చి పని చేయించుకుంటున్నానని అంటున్నాడని తనతో పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడుగురు ఎమ్మెల్యేలు ప్రచారం చేస్తున్నాడని బూర నర్సయ్యతో ఏడుగురు అభ్యర్థులు పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా బూర నర్సయ్య వ్యవహారం ఉందన్నారు. పోరాటంలో ఉన్న వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని జంపు జిలాని బిజెపి టికెట్ ఇచ్చిందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం కాళేశ్వరం గురించి చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందని దాంతోనే లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దగా వివరించాల్సిన మోడీ ప్రభుత్వం ఎటువంటి విచారణ చేయలేదన్నారు. భారత ప్రధాని అంటే అందరికి ప్రధాన మంత్రి అని ఒక గుజరాత్ కే కాదన్నారు. దేశంలో ఉన్న ప్రతి వ్యక్తి పై రెండు లక్షల అప్పు భారం మోపిన వ్యక్తి మోదీ అన్నారు. రాజ్యాంగంలో సెక్యులర్ పదం తీసేయాలని కుట్ర చేస్తుందన్నారు.కుల మత చిచ్చు పెట్టాలనే వారికి బుద్ధి చెప్పాలని కోరారు. 2014లో అదాని అంబానీ ఆస్తి ఎంత ఇప్పుడు ఎంత అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ బీర్ల ఐలయ్య ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి, నాయకులు జనగాం ఉపేందర్‌రెడ్డి , దుంబాలవెంకటరెడ్డి ,కానుగు బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.



# పేదల పక్షపాతిని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్

నవతెలంగాణ-బొమ్మలరామారం

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేదల పక్షపాతి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ కోరారు. గురువారం ప్రచార కార్యక్రమంలో భాగంగా బొమ్మలరామారం, చీకటి మామిడి గ్రామాల్లో సీపీఎం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహంగీర్ ప్రజా ఉద్యమాల నాయకుడు అని, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సీపీఎం పక్షాన గత 30 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉందని, అలాంటి వ్యక్తిని పార్ల మెంటు కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొప్పని పద్మ, ఈశ్వర్ రావు, కిషోర్,, మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం,సల్లూర్ కుమార్ ముక్కెర్ల పున్నమ, నరసమ్మ ,సీతమ్మ దేవేందర్, మంగ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం మసాయిపేట గురువారం, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాశ్ అధ్వర్యంలో ఇంటింటికి తిరిగి చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ ఏమాల ఎలందర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు, బూత్ కన్వీనర్ కల్లెం విజయ జహంగీర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎం డి యాకుబ్, ఉపాధ్యక్షులు సింగం ఎల్లయ్య గజం యాదగిరి, సుంచు సురేష్, సుంచు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అల్కాకపూర్ లాంబకు స్వాగతం పలికిన ప్రమోద్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రచారం నిర్వహించడానికి విచ్చేసిన మాజీ భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ఎస్‌యుఐ అఖిల భారత అధ్యక్షురాలు, ప్రస్తుత జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా కపూర్ లాంబ కి భువనగిరి పట్టణంలోని బైపాస్ వద్ద గల వివేరా హెూటల్ వద్ద పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గురువారం స్వాగతం పలికి సత్కరించరు. ఈ సందర్భంగా అల్కా కపూర్ లాంబ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో తెలంగాణలో 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతా సైనికులలాగా పనిచేసి పార్టీ గెలుపులో కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి ఉన్నారు.

# పోరాటాల సారథిని గెలిపించుకుందాం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్

నవతెలంగాణ-తుర్కపల్లి

పోరాటాల సారథి సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించుకుందామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులు కార్మికులు వ్యవసాయ కూలీల సమస్యలపై ఇండ్లు, ఇళ్ల స్థలాలు భూ సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించడం జరిగిందన్నారు. భువనగిరి ప్రాంత అభివృద్ధికై చట్టసభలో నిధులు రాబట్టడానికి సిపిఎం పార్టీ అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య తలారి మాతయ్య తూటి వెంకటేశం గడ్డమీది నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీల వద్ద కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మండలంలోని రామాజీపేటలో గురువారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటూ జాతీయ ఉపాధి హామీ కార్మికులకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్దులు, ఉపాధ్యక్షులు నరేష్, మాజీ ఉపసర్పంచ్ శంకర్, కల్లూరు భాస్కర్ రెడ్డి, కొక్కొండ యాదగిరి, నమిలే కేశవులు, నమిల శ్రీశైలం, ఆరే జహంగీర్ గౌడ్, కోల యాదగిరి గౌడ్, కోల మల్లేష్ గౌడ్, కలిపెల్లి అనిల్, మొగిలిపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్లను ఎత్తివేయాలని బీజేపీ కుట్ర

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

వెనుకబడిన తరగతులకు ఉన్న రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని బహార్‌పేట్‌లో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ రాజ్యాంగాన్ని ఖాతరు చెయ్యకుండా మనువాద సిద్ధాంతాన్ని దేశంలో అమలుపరచడానికి ప్రయత్నం చేస్తున్నదని తెలియజేశారు. రిజర్వేషన్లు ఎత్తివేయడం అంటే రాజ్యాంగాన్ని మార్చడమే అని అన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపిని దేశవ్యాప్తంగా చిత్తు చిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు. ప్రజా సమస్యల పైన నిరంతరం ప్రజా పోరాటాన్ని నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వల్దాస్ అంజయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, చింతల శివ, కల్లూరి నాగమణి, బోడ భాగ్య, మారన్న, మల్లేష్ , లక్ష్మయ్య, నరసమ్మ అజయ్, రఘు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌లో ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం సిపిఐఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో, పట్టణంలోని భారత్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్, సిఐటియు మండల నాయకులు మోరిగాడి రమేష్, గణగాని మల్లేష్ ఎండి అమీర్ పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజా ఉద్యమాలు చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చింతల సుదర్శన్, ఎస్ కే ఇబ్రహీం, బక్క బొందయ్య, కొంతం కృష్ణారెడ్డి, ఎలకరాజు సుధాకర్, ఎస్కే రజియా, ఎస్.కె ఫర్హానా, పగడాల భిక్షం, బక్క యాదయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రానికి మోడీ చేసిందేమీ లేదు

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)



ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి ఆయన గురువారం మండల కేంద్రంలో రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపించినట్లయితే మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అండం సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి సిపిఐ మండల కార్యదర్శి జల్లి రాములు ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పిటిసి కె నరేందర్ గుప్తా వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి నాయకులు ఎం సిద్దులు, కే అనంతరెడ్డి, జి నగేష్, బి ఉప్పలయ్య, పి మల్లేశం, పి అంజయ్య, ఎస్ వెంకట్రెడ్డి, డి భాస్కర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# 'క్యామ మల్లేశ్‌ను గెలిపించండి'

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎం

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కావ్య మల్లేష్ గెలిపించాలని కోరుతూ పార్టీ మండల నాయకుల తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత మండల నాయకులు పంజాల వెంకటేష్, బీసి ధనలక్ష్మి, సోలిపురం అరుణ, కోరె వెంకన్న, నాలి రాజు, మేడి వెంకన్న, నిమ్మ రెడ్డి అశోక్ రెడ్డి, దంతూరి వెంకటేశ్వర్లు, మజ్జిగ రాంబాబు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మోటకొండూర్

మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మరియు రాష్ట్ర స్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ ప్రచారానికి వివిధ గ్రామాల కు చెందిన జనాలను భారీ స్థాయిలో సమీకరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వీరితో పాటు డిసిసి అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యేళ్ళెంల సంజీవరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగాపెల్లి మహేందర్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన'

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యమని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిరిపంగ నాగరాజు,ఉడత రమేష్, చల్ల కిషోర్, ఉట్కూరి భరత్ గౌడ్,ఎండి ఇఫ్తాకర్,బట్టు మహేందర్, గోపే శివ, భూషపాక బిక్షపతి, పడిగేల రమేష్, సిరిపంగ ఆంజనేయులు, కోళ్ల స్వామి పాల్గొన్నారు.

# ఎర్రజెండా అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓటు వేయాలని నేలపట్ల సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మండల కార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్ సిపిఎం పార్టీ నాయకులు బుట్టి కృష్ణ,పుల్లయ్య,గుర్రం ప్రమోద్ కుమార్, బూడిద లింగస్వామి,తడక శేఖర్,పిల్లలమర్రి కిరణ్,పబ్బు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన

వికలాంగుల సంక్షేమం పట్టించుకోని బిజెపి అభ్యర్థులను పార్లమెంట్లో ఓడించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శ వనం ఉపేందర్ అన్నారు. గురువారం భువనగిరి పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్లో భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ కు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మద్దతు తెలియజేస్తున్నామని తెలిపి మాట్లాడారు. ప్రజా సమస్యల పైన నిరంతరం పనిచేస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి ఎండి జహంగీర్‌ను, దేశంలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్ జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట

కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ రాజపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో భాగంగా బంటు గూడెం కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, జిల్లా మండల నాయకులు మేడిశెట్టి సురేష్, అంకతి రమేష్, గొల్లైన స్వామి, గొల్లెన్ని నరసింహులు, నర్మెట్టి కనకయ్య, రాంగల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, పుల్లంగారి పోశయ్య కిష్టయ్, శ్రీరాముల ప్రశాంత్ ఉన్నారు.

## సీపీఐ(ఎం) గెలుపు.. భువనగిరి అభివృద్ధికి మలుపు

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపుతో భువనగిరి అభివృద్ధికి మలుపు అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న పేర్కొన్నారు. మండలకేంద్రంలో గురువారం జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు జాల యాదమ్మ కొప్పు శ్రవణ్, ఎండి మహమ్మద్ అలీ, ఆమనగంటి ఐలయ్య, నరేష్, వేణు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మోత్కూర్

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మోత్కూరు మాజీ వార్డు సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అవిశెట్టి స్వామి, మున్సిపల్ కేంద్రంలోని కొండగడప గ్రామానికి చెందిన బిఎస్‌పి పట్టణ అధ్యక్షుడు ఎర్రబెల్లి నాగేష్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా అవిశెట్టి స్వామికి నాగేష్‌కు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి గుర్రం కవిత లక్ష్మీ నరసింహా రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య,టౌన్ అధ్యక్షుడు గుండ గొని రామచంద్రు గౌడ్, మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి,అవిశెట్టి రాజు, పురుగుల వెంకన్న, జంగ వెంకటనర్సు,కోమటి మత్స్య గిరి, జంగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారానికి రెండు రోజులే..

- ఎన్నికలకు ముంచుకొస్తున్న సమయం
- మాజీ సీఎం కేసీఆర్ మినహా,జిల్లాకు రాని అగ్ర నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట

పార్లమెంట్ ఎన్నికలకు ఇంకా ఎంతో దూరంలో లేవు.అభ్యర్థులు ప్రచారం చేసుకునేందుకు మరో రెండు రోజులే గడువే ఉంది. ఈ స్వల్పవ్యవధిలోనే ఓటర్లను ఎంతగా ఆకట్టుకోగలిగితే అంతగా విజయానికి చేరువవుతామని అభ్యర్థులు ఆయాపార్టీల నేతలు భావిస్తున్నారు.ఈ క్రమంలోనే గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కీలకమైన ఈ సమయాన్ని ప్రణాళిక బద్ధంగా సద్వినియోగం చేసుకునేందుకు ఇప్పటికే వ్యూహాలను అమలు చేస్తున్నారు. ఈ మేరకు ఈనెల 13 న పోలింగ్,జూన్ 4 న తేదీన ఓట్ల లెక్కింపు ఉన్నది. చూస్తుండగానే నెలలు, వారాలు గడిచిపోయాయి. రోజుల లెక్కన కౌంట్ డౌన్ మొదలైంది.ఓటింగ్‌కు నాలుగు రోజులు ఉండగా ప్రచారానికి మాత్రం రెండు రోజుల గడవు మాత్రమే ఉండడంతో నల్గొండ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీ లు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.ప్రతి గంటను సద్వినియోగం చేసుకునేలా అభ్యర్థులు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు.ఎన్నికల వేళ దగ్గర పడుతున్న కొద్ది పార్టీలలోని అభ్యర్థులలో గుండె దడ పెరుగుతుంది.ఈ క్రమంలో నల్గొండ పార్లమెంట్ పరిధిలోని సూర్యాపేట, కోదాడ,హుజుర్‌నగర్,నల్గొండ, మిర్యాలగూడ,నాగార్జున సాగర్, దేవరకొండ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ప్రచారాన్ని పెంచారు.ఇక బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డి ప్రచారం కేవలం కొన్ని నియోజకవర్గాలకే పరిమితమైంది.కాంగ్రెస్ నుండి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు జానారెడ్డి, దామోదర్‌రెడ్డి, టూరిజం శాఖ చైర్మెన్ పటేల్



రమేష్‌రెడ్డి అభ్యర్థి గెలుపు కోసం ఆయా ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్‌కు చెందిన ఏకైక ఎమ్మెల్యే మాజీమంత్రి గంటకండ్ల జగదీష్ రెడ్డి ఉమ్మడి జిల్లాలో ఒన్‌మ్యాన్ షోగా అభ్యర్థుల విజయం కోసం సుడిగాలి పర్యటనలు చేపడుతున్నారు.ఇక జిల్లాలో చూసుకుంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ,హుజుర్‌నగర్‌లలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో మాత్రం మాజీమంత్రి దామోదర్ రెడ్డి,ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొప్పుల వేణారెడ్డిలు బైక్ ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటును అభ్యర్థిస్తున్నారు.దామోదర్‌రెడ్డి మాత్రం ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ ప్రసంగిస్తున్నారు. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసురుతున్నారు.అదేవిధంగా టూరిజం శాఖ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా తన అనుచరులతో వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు.ఇదిలావుండగా ఇప్పటి వరకు పార్టీ పక్షాన నల్గొండ పార్లమెంట్ పరిధిలో ఎలాంటి భారీ బహిరంగ సభలు, అగ్ర నాయకులు ప్రచారానికి రాని విషయం తెలిసిందే. రాహుల్‌గాంధీ లేకపోతే ప్రియాంక గాంధీలలో ఒకర్ని ప్రచారానికి ఆహ్వానించి సభ నిర్వహిస్తారని ప్రచారం జరిగింది.కానీ అవేవీ కనిపించడం లేదు.అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన కూడా లేకపోవడం గమనార్హం. ఇకపోతే బీఆర్ఎస్ పార్టీలో మాత్రం అభ్యర్థి కృష్ణారెడ్డి గెలుపు కోసం మాజీమంత్రి జగదీష్‌రెడ్డి ఆయా నియోజకవర్గ పరిధిలోని పట్టణాలు, గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత కూడా మండే ఎండల్లో పార్టీకి చెందిన మహిళా నేతలతో పాటు ముఖ్య నాయకులతో కలిసి పట్టణంలోని వార్డుల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ప్రభుత్వం వ్యతిరేకతను తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు, పింఛన్ల అమలును జగదీశ్ రెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు. ఇటీవలే మిర్యాలగూడతో పాటు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన కేసీఆర్‌బస్సు యాత్ర సభ సక్సెస్‌తో ప్రచారంలో మరింత జోష్ పెంచారు.ఇక బీజేపీ నుండి సూర్యాపేటలో మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరావు మాత్రం తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు.నల్గొండ జిల్లా కేంద్రంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో బహిరంగ సభ నిర్వహించి బీజేపీ ఎన్నికల్లో తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేసింది.కాగా మిగిలిన రెండు రోజులలో అగ్రనాయకుల ప్రచారాలతో జిల్లాలో రాజకీయ వేడి మరింత రాజుకోనుంది. ప్రజల మనస్సులను ఆకట్టుకుని వారి ఓట్లను పొందేందుకు చివరి రెండురోజులు 'మనీ గేమ్' ఆడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.ఇక మిగిలిన రోజులను సద్వినియోగం చేసుకునేందుకు అభ్యర్థులతో పాటు వారి మద్దతుదారులు ముందుకుసాగుతున్నారు.

## అవినీతి బీజేపీని గద్దె దించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి
- ఇండియా కూటమి అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్




అత్యంత అవినీతికరమైన పార్టీ అయిన బీజేపీని ఓడించి లౌకిక కూటమి అయిన ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం దొడ్డి కొమరయ్య భవనం నల్లగొండలో సీపీఐ(ఎం) నల్లగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెట్టుబడిదారులకు దేశాన్ని దోచి పెట్టారని దేశమంతా గగ్గోలు పెడుతుందని తెలిపారు. ఆదాని అవినీతి సామ్రాజ్యాన్ని బట్ట బయలు చేసిన అతనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కరోనా టైంలో పీఎంకే నిధికి వందల కోట్లు వచ్చి చేరాయని ఇంతవరకు ఆ డబ్బులు దేనికోసం ఖర్చు పెట్టారో చెప్పడం లేదని విమర్శించారు. ప్రజాధనాన్ని విరాళాల రూపంలో తీసుకొని వాటికి లెక్కలు చెప్పకపోవడంలో అంతర్యం ఏమిటని నిలదీశారు. దేశంలోనే అతిపెద్ద కుంభకోణమైన ఎలక్టోరల్ బాండ్స్ గురించి బిజెపి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఒక బీజేపీ పార్టీ మాత్రమే 8268 కోట్ల ఎలక్టోరల్ బాండ్స్ నిధులను తీసుకున్నదని అన్నారు. తనకు బాండ్స్ ఇవ్వని కంపెనీలపైన ఈడి సిబిఐ ఐటీ వంటి సంస్థల చేత దాడులు చేయించిందన్నారు. ఈరకంగా దేశంలో అత్యంత అవినీతిమయమైనటువంటి బిజెపి పార్టీని ఓడించి లౌకిక కూటమి అయిన ఇండియా కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చాలని రిజర్వేషన్లు తొలగించాలని బిజెపి కుట్రలను ప్రజలు గమనించాలన్నారు. బిజెపి నాయకులు బాహటంగా రిజర్వేషన్లను తొలగిస్తామని భారత రాజ్యాంగాన్ని మార్చుతామని చెబుతున్నప్పటికీ బిజెపి ఖండించకపోవడం దారుణమని అన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ,కొండ వెంకన్న, జిల్లా అంజయ్య, మూసుకు బిక్షం, కోట్ల అశోక రెడ్డి, మానుపాటి ఎల్లయ్య, గోలి నరసింహ, బొల్లు రవీందర్, బొల్లోజు భారతమ్మ,కండే యాదగిరి,కట్ట అంజయ్య, మల్లె బోయిన లింగస్వామి పాల్గొన్నారు.

## అవకాశవాదులను ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-మోత్కూరు

తమ ఆస్తుల రక్షణ, డబ్బు సంపాదన, పదవుల కోసం, పార్టీలను మార్చే, అవకాశ వాద రాజకీయ నాయకులను ఓడించి, ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలను కోరారు. గురువారం మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత ఈ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి గెలచిన నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలే తప్ప, ప్రజలకు చేసిందేమి లేదని, డబ్బులతో ప్రజలను మభ్యపెట్టి, గెలచిన ,నాయకులు తమ ఆస్తుల రక్షణ, వ్యాపారాలు, డబ్బు సంపాదన తప్ప, ప్రజల కోసం పనిచేసిన పరిస్థితి లేదని, అధికారం, కాంట్రాక్ట్ ల కోసం అనేక పార్టీలు మార్చి, పదవే పరమావాదిగా నీతి మాటలు, చెపుతూ, డబ్బు మూటలతో, మాయమాటలతో, ప్రజల ముందుకు వస్తున్న, అవకాశవాదులను, ప్రజలు గమనించి ఓడించాలని, కోరారు. ఈ నియోజకవర్గంలో, సాగు, త్రాగు నీరు, విద్య, వైద్యం, కంపుకొడుతున్న మూసి నీటితో, ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మధ్యన ఉంటూ, ప్రజల కోసం పనిచేస్తూ, ప్రజా సమస్యలే వ్యాపకంగా, గత ముప్పై ఐదు సంవత్సరాలుగా ప్రజాసమస్యలపై, పోరాటాలు నిర్వహిస్తూ, పార్టీ ఆశయం కోసం పనిచేస్తున్న ప్రజా నాయకుణ్ణి ప్రజలు గుర్తించి, ఆదరించాలని, ప్రజా సమస్యలు పార్లమెంట్ లో వినిపించేందుకు, జహంగిర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి, ఆశీర్వదించి, అధిక మెజార్టీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పార్టీ సీనియర్ నాయకులు పసునూరి చంద్రా రెడ్డి,ఎన్నం వెంకట్ రెడ్డి, పానుగుల రమేష్, దడిపల్లి ప్రభాకర్, మెండు శేఖర్ రెడ్డి, చింతకింది సోమరాజు,పిట్టల చంద్రయ్య, సైదులు, వెంకటమ్మ, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభంలో పోచంపల్లి చేనేత వస్త్రపరిశ్రమ

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేశ్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



పోచంపల్లి చేనేత వస్త్రపరిశ్రమ సంక్షోభంలో ఉందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో చేనేత పరిశ్రమను పరిశీలించి కార్మికులతో వారి సమస్యలను తెలుసుకొని అనంతరం సంఘంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రధాన చేనేత ఉత్పత్తి కేంద్రమైన పోచంపల్లిలో చేనేత పరిశ్రమ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది ఈ సంక్షోభం వల్ల ప్రాథమిక చేనేత సహకార సంఘంలో మరియు ప్రైవేటు రంగంలో సుమారు 200 కోట్ల రూపాయలకు పైగా చేనేత వస్త్రాలు పేరుకుపోయాయి దీనికి ఫలితంగా తిరిగి కార్మికులకు పని కల్పించలేని దారుణమైన పరిస్థితి పోచంపల్లిలో నెలకొన్నది రాబోయే కాలంలో ఈ సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉన్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమను కార్మికులను ఆదుకునే ప్రయత్నం చేయడం లేదన్నారు. ఇంత జరుగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిపై చర్యలు తీసుకోకపోవడం పోచంపల్లి పరిశ్రమను నాశనం చేసే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయి అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ చేనేత బోర్డు ని మహాత్మా గాంధీ భునగర్ భీమా యోజన ఐసిఐసిఐ లాంబార్డు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ హౌస్ కం వర్క్ షెడ్యూల్ ఇలాంటి పథకాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి చేనేత కార్మికులను గాలికి వదిలేసింది దీనితో ఆగకుండా చేనేతపై జిఎస్టిని విధించి చేనేతను చావు దెబ్బ తీస్తున్నది నేటి ఈ సంక్షోభానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలే కారణం చేనేతకు మాటల్లో చేయూతనిస్తున్నారు తప్ప చేతుల్లో మాత్రం చేనేతను ఆదుకోవడం లేదు. చేనేత పరిశ్రమ మరియు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమకాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోడే బాల నరసింహ మంగళపల్లి శ్రీహరి ఏలే బిక్షపతి కోడం రమణ ఎలిగేటి రాజశేఖర్ శ్రీధర్ పాల్గొన్నారు.

## 'మతోన్మాద బీజేపీని తరిమి కొట్టాలి'

నవతెలంగాణ-నిడమనూరు

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ప్రజలంతా తమ ఓటు హక్కుతో తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి రంగశాయి రెడ్డి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను అన్నారు. గురువారం మండలంలోని నిడమనూరు ఊటుకూరు గుంటుపల్లి గుంటుకగూడెం తదితర గ్రామాల్లో సిపిఎం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం పిసిసి డెలిగేటి సభ్యులు ముంగి శివ మారయ్య కొండ శ్రీనివాస్ రెడ్డి అంకథి వెంకటరమణ నర్సింగ్ విజయకుమార్ సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ఆకారపు నరేష్ పాల్గొన్నారు.



## మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

- ఐద్వా జిల్లా కార్యదర్శి కే ప్రభావతి

నవతెలంగాణ-నకిరేకల్



మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఐద్వా జిల్లా కార్యదర్శి కే. ప్రభావతి పేర్కొన్నారు. గురువారం రాత్రి నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డులో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, విద్య, వైద్య, వైజ్ఞానిక, రాజకీయ చైతన్యం కలిగి ఉండాలన్నారు. మద్యాన్ని అరికట్టకుండా మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజలను ప్రభుత్వాలు రెచ్చగొడుతున్నాయన్నారు. ఈ సమస్యలన్నిటి మీద ప్రశ్నించడానికి మహిళా రిజర్వేషన్ పార్లమెంట్ లో చర్చించి ప్రజల పక్షాన నిలబడే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ కు ఈనెల 13న జరిగే ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే మహిళలకు రక్షణ కల్పించబడిందన్నారు. జహంగీర్ను గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే ప్రజా గొంతుక అవుతాడన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు బహు రోజు ఇందిరా, పట్టణ ఉపాధ్యక్షులు పన్నాల శశికళ, అంతమ్మ కొండమ్మ, మధులత, కాంతమ్మ చెన్నమ్మ, అంబయమ్మ పాల్గొన్నారు.




## ఎన్నికలకు పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి: ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పార్లమెంట్ ఎన్నికలకు పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలని ఎస్పీ చందనా దీప్తి అధికారులకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం కేంద్రం బలగాల అధికారులు, జిల్లా పోలీసు అధికారులు ఎన్నికల నిర్వహణకు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు, ఆయా విధులలో ఉన్న పోలీస్ అధికారుల బాధ్యతలు,చేపట్టవలసిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. పోలింగ్‌రోజు పోలింగ్‌స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల ఎవ్వర్ని రానివ్వకూడదని ఓటుహక్కు వినియోగించుకోనే వారు పోలింగ్ కేంద్రాలకు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇతరహాని కలిగించే వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ పెమ్ తుండిక్,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి.రాములునాయక్,అడిషనల్ ఎస్పీ డీటీసీ రమేష్, ఎస్బీ డీఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్సైలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయని బీజేపీని ఓడించాలి

నవతెలంగాణ-బీబీనగర్

కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయని బీజేపీని ఈ పార్లమెంటు ఎన్నికల్లో రైతాంగం ఓడించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శోభన్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన రైతు విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీజేపీ అధికారంలో ఉన్న ఈ పది సంవత్సర కాలంలో రైతులు, వ్యవసాయ కూలీలు, దినసరి కూలీలు, నాలుగు లక్షల ఇరవై ఆరు వేల మంది ఆత్మహత్య చేసుకున్నారని వీటి నివారణకు కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల కు కట్టబెట్టేందుకు పూనుకున్నదని విమర్శించారు. ఈనెల 13న జరిగనున్నా ఎన్నికలలో కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తగిన గుణపాఠం చెప్పేందుకు మేధావులు, ప్రజలు అందరు సిద్ధం కావాలని వ్యవసాయాన్ని కాపాడుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం, కార్పొరేట్ దోపిడిని అరికడదామం అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి రేసు రామచంద్ర రెడ్డి, అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఉమర్, జంగయ్య పాల్గొన్నారు.

## పదవులకు రాజీనామా.. కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీఆర్ఎస్ పార్టీకి, పదవులకు రాజీనామా చేస్తున్నట్లు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వారం రోజుల క్రితం కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, ప్రస్తుతం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిల సమక్షంలో చర్చించుకోవడం జరిగిందని, అందరు కలిసిమెలసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని జానారెడ్డి చెప్పడంతో దాన్ని అంగీకరించి చైర్మన్, కౌన్సిలర్ పదవులకు 12 మంది రాజీనామా చేయడం జరిగిందని అన్నారు. రాజీనామా పత్రాలను అధిష్టానానికి పంపించడం జరిగిందన్నారు. పార్టీ ఆదేశానుసారం నడుచుకుంటామన్నారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ తేవడమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉదయ్‌భాస్కర్, బంటు రమేష్, ఆమృతం దుర్గాసత్యం, గోవిందరెడ్డి, పత్తిపాటి సంజాత నవాబ్, సాదేఖ బేగం ఖాదర్, ఉబ్బపల్లి వెంకమ్మసోములు, సత్యవేణి శ్రీనివాస్, 'మలగం రమేష్, సలీం, మెరుగు రోశయ్య, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం)తోనే పేదలకు మేలు

- సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



సీపీఐఎంభువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుతోనే పేదలకు న్యాయం జరుగుతుందని. ఆ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్‌హాషం ఉన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ చిట్యాల పట్టణంలో గురువారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మత విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే ప్రజాస్వామ్యాన్ని రక్షించగలమని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటూ మనువాదాన్ని పెంచిపోసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో మైనార్టీలకు రక్షణ కరువైందని, ఆకాశాన్ని అంటుతున్న ధరలతో పేద బడుగు,బలహీన వర్గాలు జీవన సాగించడం కష్టతరంగా మారిందన్నారు. లౌకికశక్తులను గెలిపించడం వల్ల ప్రజాస్వామ్యాన్ని రక్షించవచ్చని చెప్పారు.సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, ప్రభాస్, కమిటీ జిల్లా బాధ్యులు ఎండి మహబూబ్‌అలీ,నన్నెసాహెబ్, షేక్ ఖాశీం, హమీద్, నజీర్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో గోల్ మాల్

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాల తూకంలో గోల్‌మాల్ జరుగుతుందని రైతులు ఆరోపించారు. వివరాల ప్రకారం 40 కేజీల బస్తాకు అదనంగా ఒక కిలో ధాన్యం తూకం వేస్తూ ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులు కూనుకంటి శ్రీకాంత్, చెన్నపోయినా నాగరాజు మిగతా రైతులు ఆరోపించారు. కాంటలో 20 కేజీలకు బాటుకు 19 కేజీల 500 గ్రాముల తూకం బరువు చూపిస్తుందని రైతులు ఆరోపించారు. 20 కేజీల బాటును తూకం వేసిన అదేవిధంగా 19 కేజీల 500 గ్రాములు చూపించడంతో రైతులకు మోసం జరుగుతుందని, డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై వివరణ కోరగా.. ఐకెపి, సీసీ యాదయ్య మాట్లాడుతూ..తనకు వసూళ్లపై చేయడం తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. రైతులు మాట్లాడుతూ ఇప్పటికైనా దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరోపించిన రైతుల్లో గునుగంటి శ్రీకాంత్, చెన్నబోయిన నాగరాజ్, కుమ్మరి ముత్తమ్మ, సురుగుల బిక్షం, సురుగుల బుజ్జయ్య, వేముల మురళి, గునుగంటి విజయ్, అబ్బుతి ఎల్లయ్య, షీల లింగయ్య, శీల ఎల్లయ్య పాల్గొన్నారు.

## కంపెనీల కాలుష్య విముక్తికి సీపీఐ(ఎం)ను గెలిపించాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



కంపెనీల కాలుష్యం నుండి విముక్తి కావాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కురపాటి రమేష్ అన్నారు. గురువారం దోతి గూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని దోతిగూడెం గ్రామపరిధిలోని కంపెనీలు నుండి విపరీతమైన కలుషితమైన వాసన వస్తుందని భూగర్భ జల మొత్తం కాలుష్యంతో నిండిపోయి పంట పండే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు కిడ్నీ గుండె ఊపిరితిత్తుల చర్మం వ్యాధులు శ్వాస తీసుకోవడం. ఇబ్బంది పడుతున్నారన్నారు. కంపెనీలో కాలుష్యాన్ని అరికట్టడం కోసం భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో సిపిఎం పార్టీ ఎండి జాంగిర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పగ్గిళ్ళ లింగారెడ్డి కార్యదర్శులకు సభ్యులు విష్ణు మంచాల మధు, రమణ, శ్రీధర్ రాజశేఖర్ సత్తయ్య రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## జహంగీర్ గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



సీపీఐఎంభువనగిరి పార్లమెంట్ అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ గెలుపు కోసం గురువారం వెలిమినేడు గ్రామంలో వ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి, మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు, వెలిమినేడు ఎంపీటీసీ దేశబోయిన స్వరూపనర్సింహ, పార్టీ గ్రామ కార్యదర్శి పంది నరేష్, మాజీ ఎంపీటీసీ దేశబోయినసరస్వతి, గోలి సాయికిరణ్, దేశబోయిన నర్సింహ, అంతటి ఆదిప్రకాష్,కూరాకుల బాలు, ఆరూరి పవన్, సుర్కంటి పాపిరెడ్డి, రాంరెడ్డి, ఇంజమూరి స్వామి,చంద్రకళ, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రతి వార్డులో కాంగ్రెస్ పటిష్టంగా ఉంది

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ పట్టణంలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం నల్గొండ పట్టణంలోని 1, 2 వ వార్డు పానగల్, 4వ వార్డ్ కేశవరాజుపల్లిలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.నల్గొండ పట్టణంలోని అన్ని వార్డులో ఇతర పార్టీలకు చెందిన వారంతా కాంగ్రెస్‌లో చేరడంతో ప్రతి వార్డులో పార్టీ పటిష్టంగా ఉందని స్పష్టం చేశారు.ప్రతి వార్డులో పాత,కొత్తా అనే తేడా లేకుండా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఆలకుంట్ల మోహన్‌బాబు, బుర్రి రజిత యాదయ్య, బోగరి ఆనంద్, పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, యాదయ్య, ఆలకుంట్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ తహసీల్దార్ భిక్షమయ్య మృతికి సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజక వర్గకేంద్రంలోని చీమలగడ్డ ఎస్సీకాలనీలో నివాసం ఉంటున్న రిటైర్డ్ తహసీల్దార్ జిల్లా భిక్షమయ్య గుండె పోటుతో మృతి చెందారు. గురువారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అవినీతిని కూకటి వేళ్లతో నిర్మూలించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

దేశంలో పేరుకుపోయిన అవినీతిని కూకటి వేళ్లతో నిర్మూలిస్తామని ప్రజావాణి పార్టీ భువనగిరి లోకసభ అభ్యర్థి, లింగిడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో మెయిన్ రోడ్ ఇరువైపులా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక్‌సభకు వార్ వన్ సైడేనా..?

- చివరి దశకు చేరిన ఎన్నికల ప్రచారం
- నల్లగొండ లోక్‌సభలో గెలుపు ఎవరిదో?

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరింది. ఈ నెల 13వ తేదీన పోలింగ్ జరగనుండగా, 48 గంటల ముందే ప్రచారానికి తెరపడనుంది. ఇన్ని రోజులపాటు ఎన్నికల ప్రచారంలో మునిగిపోయిన ఆయా పార్టీల అభ్యర్థు, పార్టీల నాయకులు ఇపుడు ఇంటింటి ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.

**నల్గొండ లోక్‌సభలో గెలుపు ఎవరిదో..!**

నల్గొండ లోక్‌సభ ఎన్నికల్లో తామే విజయం సాధిస్తామన్న ధీమాలో మూడు పార్టీలూ ఉన్నాయి. సిట్టింగ్ సీటును కాపాడుకునేందుకు కాంగ్రెస్, ఈ సారైనా గెలవాలని పట్టుదలగా ఉన్న బీఆర్ఎస్, పట్టు నిరూపించేందుకు శ్రమిస్తున్న బీజేపీ.. ఇలా, ప్రధాన పార్టీలకు ఎవరి ఎత్తులు వారికున్నాయి.నల్గొండలో కాంగ్రెస్ తరపున ఈ నెల 10వ తేదీన ఆలిండియా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ప్రచారంలో పాల్గొననున్నారు.బీఆర్ఎస్ తరపున ఆ పార్టీ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు ప్రచారం చేశారు.బీజేపీ అభ్యర్థి కోసం ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బహిరంగ సభలోపాల్గొని వెళ్లారు. ఈ దశలో ఏ పార్టీకి విజయవకాశాలు ఉన్నాయన్న చర్చ, సమీకరణలు మొదలయ్యాయి. గత ఎన్నికల విజయాలు , గెలుపోటముల రికార్డు, సాధించిన ఓట్లు, ప్రస్తుం రాష్ట్రంలో ఉన్న రాజకీయ వాతావరణం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని పార్టీల గెలుపోటములపై అంచనాలు వేస్తున్నారు.

**వార్... వన్‌సైడా..?**

నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గాన్ని ఇప్పటిదాకా జరిగిన ఎన్నికల చరిత్రను గమనిస్తే... కాంగ్రెస్‌కే ఎక్కువ విజయాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ స్థానం కాంగ్రెస్ సిట్టింగ్ సీటు కూడా. బీఆర్ఎస్ నల్గొండలో ఇప్పటి వరకు 2014, 2019 ఎన్నికల్లో మాత్రమే రెండుసార్లు పోటీ చేసింది. 2014 ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన బీఆర్ఎస్ 2019 లో మాత్రం రెండోస్థానానికి చేరుకుంది. బీజేపీ పలుఎన్నికల్లో పోటీ చేసినా ఒక్కసారి కూడా నెగ్గలేదు. కాగా కాంగ్రెస్ కు విజయాల రికార్డు ఉంది.2019 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఆ పార్టీకి నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కేవలం ఒక్క చోట మాత్రమే ఎమ్మెల్యే ఉన్నా.. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం విజయం సాధించింది.

**ఈ ఎన్నికల విషయానికి వస్తే...**

సూర్యాపేటలో మినహా.. మిగిలిన ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లు కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. గతేడాది డిసెంబరు జరిగిన శాసన సభ ఎన్నికల్లో మంచి మెజారిటీలతో గెలిచిన ఎమ్మెల్యేలు, పార్టీ నాయకత్వం, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో ఎన్నికల్లో పనిచేస్తున్నారని, తమగెలుపు ఖాయమైందని, కేవలం మెజారిటీ కోసం మాత్రమే ఆలోచిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. నల్గొండ ఎంపీ సీట్‌లో జరిగే పోటీ వార్‌వన్ సైడ్‌లా ఉంటుందని పేర్కొంటున్నారు.కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్‌రెడ్డి ఈసారి బరిలో ఉన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్యనాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ముఖ్య క్యాడర్ ఆ పార్టీకి టాటా చెప్పి కాంగ్రెస్ కండువాలు కప్పేసుకున్నారు.దేవరకొండ, నాగార్జున సాగర్, మిర్యాలగూడ, నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గాలు దాదాపు ఖాళీ అయ్యాయి. హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉండడంతో ఆయన వెంట బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లిపోయాయి. మిగిలిన వారంతా రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.

నల్గొండ లోక్‌సభ నియోజకవర్గంలో గణనీయమైన ఓట్లున్న సీపీఐఎం, అదే మాదిరిగా సీపీఐలు కాంగ్రెస్ కు మద్దతిస్తున్నాయి. ఇన్ని పాజిటివ్ అంశాల నేపథ్యంలోనే.. తమదే గెలుపు అన్న ధీమాను కాంగ్రెస్ వ్యక్తం చేస్తోంది. అయితే, ఈ ఈక్వేషన్స్ ఏవీ పనిచేయవని, రాష్ట్రంలో అయిదునెలల కాంగ్రెస్ పాలనతో విసుగెత్తారని, ఓటర్లు తమ వెంటే నిలుస్తారని బీఆర్ఎస్, కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందని, ప్రధాని నరేంద్రమోడీ చరిష్మా తమకు కలిసి వస్తుందని బీజేపీ నమ్మకంగా ఉన్నాయి.



## ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను ఆదరించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగారున్‌రెడ్డి
- సీపీఐ(ఎం)లో పలువురి చేరిక

నవతెలంగాణ-మద్దిరాల

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం)ను అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని పోలుమల్ల గ్రామంలో గీత కార్మిక సొసైటీ అధ్యక్షులు ఆకుల రమేష్ ఆధ్వర్యంలో పది కుటుంబాలు నాగార్జున్‌రెడ్డి సమక్షంలో సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వారికి ఎర్రకండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గీసే వాడికి చెట్టు కావాలని గీత కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించింది సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. అనేకమంది గీత కార్మికులు తాటిచెట్ల పై నుండి కిందపడి మరణిస్తూ తీవ్రంగా గాయపడిన సందర్భంలో వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన సౌకర్యాల కోసం వారి కుటుంబాలను ఆదుకోవడం కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.తెలంగాణ సాయుధ పోరాట కాలం నుండి నేటి వరకు పేద ప్రజల సమస్యల పైన అనునిత్యం ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలు జరుగుతున్నాయన్నారు. తుంగతుర్తి ప్రాంతంలో అనేకమంది పేదలకు సీపీఐ(ఎం) నాయకత్వంలోనే భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం ఇళ్ల స్థలాలు,భూమి పంపిణీ చేశారన్నారు.నాటి పోరాట ఫలితంగానే నేడు పేదల జీవితాల్లో మార్పులు వచ్చాయని,వెట్టి పోయిందన్నారు. దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో ఎర్రజెండాను అక్కున చేర్చుకున్న ప్రజలందరూ తిరిగి మళ్లీ ఎర్రజెండా నాయకత్వంలో పనిచేయాలని పార్టీలో చేరడం శుభపరిణామమని తెలిపారు. నీతిగా, నిజాయితీగా పేద ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయకార్యదర్శి దామెర కిరణ్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పాతూరి మల్లారెడ్డి, శిబిరాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి



- ఇండియా కూటమిపై దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దు
- ప్రతిపక్ష గొంతుక వినపడాలంటే జహంగీర్‌ను గెలిపించండి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే మనువాద రాజ్యాంగం తీసుకుచ్చేందుకు కుట్ర జరుగుతుందని అందుకోసం పార్లమెంట్ ఎన్నికలో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు.గురువారం నకిరేకల్ పట్టణంలో వివిధ వార్డులలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ దుకాణదారులను, వ్యాపారస్తులను, ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లధనం వెలికితీసి ప్రజలకు పంచుతానన్న హామీలు అమలు చేయలేదని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం తీవ్రస్థాయికి పెరిగిందన్నారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో రైల్వేరంగంలో 50 వేల ఉద్యోగాల భర్తీ కోసం దరఖాస్తులు కోరగా కోటి 20 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. పోలీస్ శాఖలో 60 వేల పోస్టులకు 84 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దీన్నిబట్టి చూస్తే నిరుద్యోగం ఎంతగా పెరిగిపోయిందో అర్థమవుతుం దన్నారు.బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిటశాపంగా మారిందన్నారు. ఆ పార్టీ పాలనలో దళితులపై దాడులు, మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. జేపీ తిరిగి అధికారంలోకొస్తే ఉన్న రాజ్యాంగాన్ని మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేస్తారని విమర్శించారు. పాసిస్టు నియంతృత్వ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యంలో ప్రజలకు హక్కులు ఉండవన్నారు. ఇండియా కూటమిపై బీజేపీ అసత్య ప్రచారాలను చేస్తుందన్నారు ఇండియా కూటమి అధికారులకు వస్తే హిందువుల ఆస్తులను, మంగళసూత్రాలను అమ్మేస్తుందని చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థుల చరిత్రను,సీపీఐ(ఎం) అభ్యర్థి చరిత్రను ఒకసారి ప్రజలు ఆలోచించాలన్నారు.విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న జహంగీర్ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్, మర్రి వెంకటయ్య కొప్పుల అంజయ్య, లగిశెట్టి శ్రీనివాస్, దోరెపల్లి ఎల్లయ్య, నాయకులు బహు రోజు ఇందిర, చిన్నబోయిన నాగమణి, పన్నాల శశికళ, గింజల లక్ష్మి, గురుజ స్వరూప, ఏర్పుల తాజేశ్వర్, మర్రి బక్కయ్య, గుడుగుంట్ల బుచ్చిరాములు, రెమడాల పరుశరాములు, వరలక్ష్మి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక జహంగీర్‌ను గెలిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా



నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రజల గొంతుక భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నందిపాటి మనోహర్ తెలిపారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల సమస్యలపై జహంగీర్ అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. మూసీ నది ప్రక్షాళన కోసం జహంగీర్ పాదయాత్ర చేశారని తెలిపారు. జహంగీర్‌కు ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోశిక కరుణాకర్, చీకూరి ఈదయ్య, మొగుదాల రాములు, సిలివేరు నర్సింహ పాల్గొన్నారు.

## ఓటు చరిత్రను మారుస్తుంది



నవతెలంగాణ-చౌటుప్పల్

ఒక్క ఓటు చరిత్రను మారుస్తుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ అన్నారు. గురువారం పట్టణకేంద్రంలో శ్రీ గాయత్రి డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థుల సహకారంతో చౌటుప్పల్‌కు చెందిన బొల్లోజు సందీప్‌కుమార్, ఎరుకలి నరేశ్, చింతకింది శ్రీను, మామిడి శివ, సింగనబోయిన రమేశ్, వరికుప్పల తోనేశ్వర్ ఆధ్వర్యంలో నా ఓటు నా బాధ్యత అనే నినాదంతో చౌటుప్పల్ పట్టణకేంద్రంలో 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్‌రెడ్డి రాజు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, తాడూరి పరమేశ్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె బాలకృష్ణ, కామిశెట్టి భాస్కర్, మునుకుంట్ల సత్యనారాయణ, బొంగు జంగయ్య వరగంటి మహేందర్, బొబ్బిళ్ల సుభాష్, చెరుకు శివ, ఎమ్‌డి.గౌస్, తడకమల్ల రామలింగం, కొండ రాజు, గాయత్రి కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు, తిరుమలేశ్, దయాకర్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.



## బీజేపీ మతతత్వ రాజకీయాలను తిప్పి కొట్టండి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి

**భువనగిరి అర్బన్:** బీజేపీ మతతత్వ రాజకీయాలను తిప్పి కొట్టి ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్ఎల్ మూర్తి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అధికారం వచ్చే పది సంవత్సరాల కాలంలో విద్యా రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందన్నారు. బిజెపి ప్రభుత్వం మళ్ళీ అధికారంలో వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నా రన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుం దాం నిరంతరం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. విద్యార్థి, యువత బిజెపి మతతత్వ విధానాలను తిప్పి కొట్టాలి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు జిల్లా అధ్యక్షులు చింతల శివ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా టి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి మాట్లాడారు. మండల అధ్యక్షుడు వెంకటేశ్వర రాజ్, గ్రామ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, గాజుల దశరథ పాల్గొని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ కోటగిరి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ గాజుల నరసయ్య, టిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బండి వెంకటేష్, కోటగిరి నరసింహ, మహేష్, చిన్నం సిద్ధులు, చిన్నం శీను ,గేదపాక కిష్టయ్య, కణరాజు నరేష్, కోటగిరి అంజయ్య ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రత్యేక మేనిఫెస్టోతో సూర్యాపేటకు ఎంతో లాభం

- సమాచార హక్కు చట్ట విభాగం జిల్లా చైర్మెన్ నూకల సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టోతో సూర్యాపేటకు ఎంతో లాభం చేకూరానుందని టీపీసీసీ లీగల్ ,మానవ హక్కులు ,సమాచార హక్కు చట్ట విభాగం జిల్లా చైర్మెన్ నూకల సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక న్యాయవాది మారపాక వెంకన్న నివాసంలో కాంగ్రెస్, మిత్రపక్షాలు, ఇతర న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ రూపొందించిన మేనిఫెస్టోలో హైదరాబాద్ నుంచి విజయవాడకు స్పీడ్ రైలు సూర్యాపేట మీదుగా నడపనుందని దీంతో జిల్లా ప్రజలు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు.అలాగే సుప్రీంకోర్టు బెంచ్‌ని ఇక్కడ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాజ్యాంగం పరిరక్షించబడుతుందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ అట్టడుగు వర్గాల రిజర్వేషన్లు పోతాయన్నారు.ఆ పార్టీతో దేశానికి ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మనుధర్మంతో మతతత్వాన్ని ప్రోత్సహించే బీజేపీ నుంచి దేశాన్ని రక్షించేందుకు న్యాయవాదులుగా తామంతా బాధ్యత తీసుకొని కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికి మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు. ఆయన గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యం చేసి గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో న్యాయవాదులు టేకులపల్లి శ్రీనివాస్‌రావు, సీనపల్లి సోమేశ్వర్, గుంటూరు మధు, పోలేబోయిన నర్సయ్యయాదవ్, పోలేబోయిన నరేష్ పిళ్ళై, మారపాక వెంకన్న, మంగునాయక్, కోక రంజిత్‌కుమార్, పసల బాలరాజు, అనంతుల సందీప్, ఇట్టమల్ల శ్రీనివాస్, కోణం రఘురామయ్య, ఎండి కాలేద్ అహ్మద్, గొబ్బి నవీన్ కుమార్, ఎండి ఫరీద్, దోరేపల్లి రమేష్, బి. వెంకటరత్నం, కట్ట సుధాకర్, పత్తిపాక రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నకిరేకల్‌కు ఖర్గే, రేవంత్‌రెడ్డి రాక



- సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు కోసం ఈ నెల 10న నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. గురువారం స్థానిక మినీ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు.ఈ భారీ బహిరంగ సభకు జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్.ఉత్తంకుమార్‌రెడ్డితో పాటు కేంద్ర, రాష్ట్రస్థాయి నాయకులు హాజరవుతారని తెలిపారు.ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు, గాదగోని కొండయ్య, బ్రహ్మదేవర రమేష్, కోమ్మనబోయిన సైదులు పాల్గొన్నారు.

## టెట్‌పై విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యంపై ఖండన

**నేరేడుచర్ల:** రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతుల సంక్షోభానికి కారణమైన (టెట్) ఉపాధ్యాయ అర్హత పరీక్ష వివాదం- పరిష్కారం పట్ల విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించటం పట్ల టీఎస్‌యూటీఎఫ్ నేరేడుచర్ల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అక్కయ్య, అధ్యక్షులు కృష్ణయ్య తెలిపారు. గురువారం నేడుచర్లలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదంటూ ఏప్రిల్ 8న ఎన్‌సీటీఈ పంపిన వివరణ లేఖను ఎందుకు వెల్లడించలేదని విమర్శించారు. ఉపాధ్యాయులందరు టెట్ కు దరఖాస్తు చేసుకునే విధంగా చేసిన విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.

## చామలను గెలిపించాలని ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-బొమ్మలరామారం

చామలను గెలిపించాలంటూ మండలంలోని తుంకుట గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మన్నెం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపన వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు భాష, శ్రీశైలం, శ్రీరాములు, సలీం, రామ్ రెడ్డి, లక్ష్మణ్, నరసింహులు, బాల నరసింహ, బాలు, ఇర్ఫాన్, పవన్ పాల్గొన్నారు.

అలాగే మండలంలోని హాజీపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మాజీ సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కరపత్రాలను పంచి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలరాజు, గ్రామ శాఖ తుమ్మల నర్సింహ, చిప్పాల నర్సింహ రెడ్డి, నర్సింహ రెడ్డి, పక్కిరు రాంరెడ్డి, బాబు, అశోక్, సుమన్, పరమేష్, రాఘవ రెడ్డి, కొలిపాక కుమార్, పాముల రాజు, పరిదా శంకరయ్య, పుర్ర బాలనర్సింహ, పరిదా జంగయ్య, వరిగంటి నర్సింహ, పరిదా మల్లేష్ ,చీర ప్రశాంత్, పరిదా కళ్యాణ్, వంశీ, పరమేష్, మధు, విష్ణు పాల్గొన్నారు.

**తుర్కపల్లి:** మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి నరసింహులు, జిల్లా నాయకులు పలుగుల శ్రీనివాస్ ,సుంకరి శెట్టయ్య, కంటెస్టెడ్ జెడ్పిటిసి రాజారాం నాయక్ పంగల కిష్టయ్య మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పవన్ రాజ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొనికల వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల కనకరాజు, ఆకుల రాజు, చింతకింది నర్సింలు, రెడ్డమైన రవి, బరిగె వీరయ్య, రాజలింగం పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడుతున్న అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



**వలిగొండరూరల్:** 35 ఏండ్లుగా ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయంగా పోరాడుతున్న ప్రజా నాయకుడు సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ఓటర్లను కోరారు. గురువారం మండల పరిధిలోని చిత్తపురం గ్రామంలో సిపిఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఉపాధి హామీ చట్టరక్షణకై పోరాడే ఏకైక సిపిఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల నాయకులు ఏటెల్లి నర్సింహ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాచమల్ల అంజయ్య,లింగమ్మ, రేణుక,భూపతి పద్మవల్లమల్ల పావని తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదుల్ని ఓడించండి

నవతెలంగాణ-అర్వపల్లి



అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న మతోన్మాద శక్తులను ఓడించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి కోరారు.గురువారం మండల పరిధిలోని కాసర్ల పహాడ్ గ్రామంలో ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల భాగంగా సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఉపాధిహామీ కూలీలను కలిసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, వెంకన్న పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమిరెడ్డి పోరాట చరిత్ర మరువలేనిది

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, ఎంసీపీఐయూ పొలిట్ బ్యూరో సభ్యులు భీమిరెడ్డి నర్సింహారెడ్డి చేసిన సాయుధ పోరాట చరిత్ర మరువ లేనిదని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు.భీమిరెడ్డి నర్సింహారెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక 60 ఫీట్ రోడ్డులో గల విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.భీమిరెడ్డి నరసింహారెడ్డి భూమి,భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్,జిల్లా నాయకులు మోరపాక ఉగ్రయ్య, లింగంపల్లి రాజు,ఓంకార్,బుల్లె ఎల్లమ్మ, ఏపూరి సోమన్న, మీసాలసైదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని అనంతారం గ్రామంలో కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందురు రఘువీర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీరారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని ప్రతి మహిళ అకౌంట్‌లో 2500 ప్రభుత్వం వేస్తుందన్నారు.కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ జాన్‌మియా, మండల యువజన సంఘం అధ్యక్షులు మామిడి సైదులు, మామిడి శ్రీనివాస్, బోడ పరుశురాములు, సామ సురేందర్‌రెడ్డి, కొన్ని జానయ్య, మురళి, సమీర్, కారింగుల రుగేందర్‌రాజు, జానకిరాములు, రహీం, సహిద్, కొన్ని జానయ్య మామిడి శ్రీను, బొంత కృష్ణ, కట్ల భిక్షం, కొత్త నాగయ్య, గండికోట వెంకన్న, కోటయ్య, కొన్నేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీనిఓడిద్దాం-భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీజేపీని ఓడిద్దాం-భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇండియా కూటమి బలపరచిన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం, ఉమ్మడి నల్లగొండ జిల్లా చైతన్యప్రాంతమని ఎర్రజెండా నాయకత్వంలో దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిన గడ్డ అన్నారు.ఈ గడ్డపై ఎన్నో మతాల ప్రజలు కలిసిమెలిసి జీవనం సాగిస్తున్నారని తెలిపారు.అలాంటి ఈ గడ్డపై బీజేపీ కన్ను వేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రణపంగ బుచ్చిరాములు, అనిల్, ముత్తయ్య, భిక్షం, వెంకన్న, సుజాత, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ-మోతె

కాంగ్రెస్‌తోనే దేశంలో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి అన్నారు.గురువారం మండలపరిధిలోని సిరికొండ, రావి పహాడ్,అప్పన్నగూడెం, హుస్నాబాద్ గ్రామాలలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.సిరికొండ గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలను నిర్వహించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ఇప్పటికే ఆరు గ్యారంటీ లో 5 అమలు చేస్తున్నామని ఓటర్లకు తెలిపారు. ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు.రావి పహాడ్ గ్రామంలో 150 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి,జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, సీనియర్ నాయకులు మైనంపాటి గురువారెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,నూకల మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శివరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

**కోదాడరూరల్:** కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ టీపీసీసీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్‌రఫీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్తఫా, మౌలాలి,సైది బాబు,లచ్చులు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణ కార్యదర్శులు ముత్యాలు అన్నారు. పట్టణంలోని సీపీఐ(ఎం),కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులో జోరుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ నాయకులు వాడపల్లి స్టాలిన్, సీపీఐ(ఎం) నాయకులు దాసరి శ్రీనివాస్, కార్యకర్తలు గౌతమ్‌సాయి, ఉదయ్,పుష్పవతి,ధనలక్ష్మి, అరుణ, విజయ పాల్గొన్నారు.

## గీత కార్మికునికి గాయాలు

**ఆత్మకూర్‌ఎస్ :** తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారిపడడంతో గీత కార్మికునికి గాయాలైన సంఘటన గురువారం సాయంత్రం మండల పరిధిలోని పాతర్లపాడులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు తండు కృష్ణయ్య రోజు మాదిరిగా తాటి చెట్టు ఎక్కేందుకు సాయంత్రం వెళ్లగ తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారీ కింద కి రావటంతో తీవ్ర గాయాలయ్యాయి. సమీపం లో ఉన్న స్థానికులు చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు.

# క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

● మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి



అమలుకు సాధ్యం కానీ,అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.గురువారం బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్‌అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోరుతూ మండలపరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలుకు సాధ్యం కానీ ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీలిచ్చి మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అన్ని వర్గాల ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేశామని తెలిపారు.ఎడారి ప్రాంతంగా ఉన్న తుంగతుర్తి నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలకు గోదావరి జలాల ద్వారా ఎస్సారెస్పీ కాలువలకు నీరిచ్చి రెండు పంటలు పండే విధంగా కృషి చేశామని అన్నారు.అంతేగాక లక్ష 40 వేల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు.తాను శాసనసభ సభ్యుడుగా ఉన్న సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశానే తప్ప ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు.కానీ నేడు టిఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తాను చూస్తూ ఊరుకోనన్నారు.గతంలో చేసిన తప్పులు మళ్లీ చేయకుండా బీఆర్ఎస్ అభ్యర్థి మల్లేశంకు ఓటు వేసి గెలిపించాలని కోరారు,. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, పార్టీ మండలఅధ్యక్షుడు తాటికొండ సీతయ్య, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, నాయకులు గుండగాని రాములు గౌడ్,తునికి సాయిలు,హరిబాబు,గుగులోత్ వెంకన్న ,పూర్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలి

● డీఎంహెచ్ఓ కోటాచలం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు.ఏరియా ఆసుపత్రిలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు ప్రజారోగ్య విభాగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కలిసి సమన్వయంతో పనిచేసే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే లక్ష్యంతో పని చేయాలన్నారు.నమోదు కాపాడిన ప్రతి గర్భిణీకి పల్లె దావకానలో పీహెచ్‌సీలో పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించాలన్నారు సాధారణ ప్రసవాలు జరిగేందుకు వారికి రక్తహీనత నివారణ పోషకాహారం సులభతర వ్యాయామాల పట్ల అవగాహన కల్పించాలన్నారు ఆసుపత్రిలో కాన్పు జరిగేందుకు ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సూపర్వైజర్లు ఆశ కార్యకర్తలు ప్రోత్సహించాలన్నారు విధాన పరిషత్ ఆసుపత్రుల్లో నూటికి నూరు శాతం ప్రసవాలు జరపాలన్నారు ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి బిపి షుగర్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరమణ డాక్టర్ జయ శ్యాంసుందర్ కల్యాణచక్రవర్తి, నజీయా, ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ కరణ్‌కుమార్,అంజయ్య, వీరయ్య పాల్గొన్నారు.

## చామలను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కోరారు. గురువారం తిరుమలగిరి మండలపరిధిలోని తొండ గ్రామంలో ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిలాలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఈ నెల 10న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే భారీ బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి కోరారు.గురువారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నివాస గృహంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు.ఈ సమావేశంలో మాజీ ఎం పీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, మండల నాయకులు దూపటి రవీందర్, బర్ల వెంకన్న, మోడెపు సురేందర్, ఎండి షకీల్, అనగందుల మల్లేష్ కందుకూరి బాబు, పాక వెంకన్న, ఎండి అఖిల్, వై రవీందర్ పాల్గొన్నారు.

## క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ప్రచారం

**అర్వపల్లి:** బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ మండలకేంద్రంలో ప్రచారం నిర్వహించారు. అంతముందు శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షులు కడారి నరేష్,మామిడాల రాజలింగం, బైరబోయిన పెద్దులు, దావులగోపాల్,వట్టె వెంకన్న, తూటిపెల్లి మల్లేష్,దాసరి ఉషయ్య, కడారి యోగానందం, పులిచర్ల ప్రభు, అరిగె నాగరాజు, కడారి రాంబాబు, చంద్రయ్య, కొమారి నాగరాజు,కట్టెల మల్లేష్,పులిచెర్ల ఉమ్మయ్య,బోయిళ్ల సైదులు,భద్రబోయిన శ్రీను, మల్లయ్య,అనగందుల వెంకన్న,యాకూబ్,దావుల నాగరాజు, ఆకారపు శ్రీను,ఈదుల భరత్, బింగి మధు, పులిచర్ల సంపత్,నరేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## 'మతోన్మాద బీజేపీని తరిమి కొట్టాలి'

నవతెలంగాణ-నిడమనూరు

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ప్రజలంతా తమ ఓటు హక్కుతో తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి రంగశాయి రెడ్డి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను అన్నారు. గురువారం మండలంలోని నిడమనూరు ఊటుకూరు గుంటుపల్లి గుంటుకగూడెం తదితర గ్రామాల్లో సిపిఎం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం పిసిసి డెలిగేటి సభ్యులు ముంగి శివ మారయ్య కొండ శ్రీనివాస్ రెడ్డి అంకథి వెంకటరమణ నర్సింగ్ విజయకుమార్ సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ఆకారపు నరేష్ పాల్గొన్నారు.

## క్యామ మల్లేష్ గెలుపు కోసం చిరుమర్తి ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పట్టణంలోని రెండో వార్డు మూసి రోడ్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నకిరేకల్ పట్టణంలో చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వార్డు కౌన్సిలర్ రాచకొండ సునీల్ తో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ తోనే తెలంగాణ అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.గురువారం మండలపరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో కాంగ్రెస్‌అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,రేట్నేని శ్రీనివాస్,గుడ్ల వెంకన్న,గుండగాని మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీలను ఓడించండి

**నవతెలంగాణ-తుంగతుర్తి**

సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి అన్నారు.గురువారం సీపీఐ నాయకులు పాల్వాయి పున్నయ్య ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజర్ రాజారాం, సీపీఐ మండల నాయకులు కోట రామస్వామి,అశోక్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాదం అనన్యరెడ్డిని ఘనంగా సన్మానించిన కలెక్టర్

**నవతెలంగాణ-నూతనకల్**



ఇటీవల విడుదలైన పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలలో 10 జీపీఏ పాయింట్లు సాధించిన మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థిని శాదం అనన్య రెడ్డిని గురువారం కలెక్టరేట్ లో కలెక్టర్ ఎస్ వెంకట్రావు చేతుల మీదుగా మెమెంటోను,ప్రశంస పత్రమును అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో కనబరిచిన ప్రతిభను అలాగే కొనసాగిస్తూ ఉన్నత విద్యలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ జీవితంలో ఉజ్వల భవిష్యత్తు పై ముందడుగు వేయాలని వారు దీవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్,మండల విద్యాశాఖ అధికారి రాములునాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారగాని వెంకటగౌడ్,ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,విద్యార్థిని తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

**నవతెలంగాణ-తిరుమలగిరి**

పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్ నుండి తిరుమలగిరికి వచ్చిన ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మల్లెల వందన ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.కొంత మందికి వాతావరణ మార్పుల కారణంగా చిరు వ్యాధులను గుర్తించి చికిత్స నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, నర్సింహ రెడ్డి, పొన్నం విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# చామల గెలుపు కోసం కృషి చేయాలి

**నవతెలంగాణ-నూతనకల్**

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఆ పార్టీ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తణుకునూరు సైదులు గౌడ్, మండల నాయకులు పాల్వాయి నాగరాజులు పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలో వెంకేపల్లిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని నమూనా బ్యాలెట్ ను ఓటర్లకు చూపిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కుంట చంద్రారెడ్డి మండల సీనియర్ నాయకులు సైరెడ్డి సుధీర్‌రెడ్డి, పాల్వాయి నాగరాజు, చూడి విజయ్‌రెడ్డి, కుంట రాంరెడ్డి, పాల్వాయి సూరయ్య, పరుశరాములు పెర్ల గంగరాజు,మాతంగి రాములు, దాసరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మూడులక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు

● డీఎస్ఓ వెంకటేశ్వర్లు

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

రబీ 2023 -24 సంవత్సరా నికి సంబంధించి 48,437 మంది రైతుల దగ్గర నుంచి 3,00,233 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి, 584.44 కోట్ల ను రైతుల ఖాతాలో నేరుగా జమ చేసినట్టు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ హరిచందన, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ల ఆదేశానుసారం గురువారం డీఎస్ఓ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రైస్ మిల్లర్స్, సివిల్ సప్లై మేనేజర్‌తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన సందర్భంలో 2.60 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్ రైసు నిమిత్తం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బాయిల్డ్ రైస్ ని రైస్ మిల్లర్స్ అందరూ కూడా విధిగా ప్రతిరోజు వారి టార్గెట్ ప్రకారం ప్రభుత్వం గడువులోపు పూర్తి చేయలని ఆదేశించారు. మిల్లర్లు పెట్టేటువంటి బాయిల్ రైస్ కి కాళీ స్థలాలు చూయించాలని ఎఫ్‌సిఐ మేనేజరను కోరారు.



# శాసనమండలి ఎన్నికల పరిశీలకులుగా రాహుల్ బొజ్జ

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**



వరంగల్, ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉపఎన్నిక ఎన్నికల పరిశీలకులుగా తెలంగాణ క్యాడర్ కు చెందిన 2000 బ్యాచ్ ఐ ఏ ఎస్ అధికారి, ఎస్ హెచ్. రాహుల్ బొజ్జను నియమిస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది.కాగా గురువారం రాహుల్ బొజ్జ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నామినేషన్ల చివరి రోజు కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి చాంబర్ కు నామినేషన్ల పరిశీలనకు రాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉపఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అంతకుముందు జిల్లా రెవెన్యూ అదనప కలెక్టర్ జే. శ్రీనివాస్ సైతం ఎన్నికల పరిశీలకులకు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పట్టబధుల ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు రాహుల్ బొజ్జ, సీనియర్ ఐఏఎస్ అధికారి జిల్లాలో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికను పరిశీలిస్తారు. వీరు 9866377107 సెల్ ఫోన్ నెంబర్ లో అందుబాటులో ఉంటారన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.కలెక్టర్ తో పాటు, వరంగల్- ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, నల్లగొండ జిల్లా రెవెన్యూ ఆదనప కలెక్టర్ జే .శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి ఉన్నారు.



# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**నవతెలంగాణ-నకిరేకల్**

మండలంలోని నోముల గ్రామం పోగుల పద్మకు చెందిన గేదె విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందింది. బాధితురాలు పోగుల పద్మ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం గడ్డి కోసం గేదెను మేపుతుండగా శిథిలవస్థకు చేరిన ఇనుప స్తంభానికి గేదె తాగడంతో కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని వాపోయింది. గేదే జీవనాధారంగా తాను జీవనం గడుపుతున్నానని ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు. మృతి చెందిన గేద విలువ సుమారు రూ. 60 వేలు ఉంటుందని బాధితురాలు తెలిపింది. అదేవిధంగా ఆ ప్రాంతంలో ఉన్న మూడు ఇనుప స్తంభాలు శిథిలావస్థకు చేరినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే శిథిలవస్థకు చేరిన ఇనుప స్తంభాలను మార్చాలని డిమాండ్ చేశారు.

# రఘువీర్‌రెడ్డి గెలుపు ఖాయం

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు దాదాపు కాయమేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వున్నా కైలాస నేత అన్నారు. గురువారం పట్టణంలోని బంగారుగడ్డ 29 30 31 32 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు దాదాపు ఖాయమని చెప్పారు పార్లమెంటు నియోజకవర్గం లో ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని ప్రజలందరూ కాంగ్రెస్కు ఓటేయాలని ఇప్పటికే నిర్ణయించుకున్నారని చెప్పారు. భారీ మెజార్టీతో రఘువీర్ రెడ్డి గెలవబోతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ కౌన్సిలర్లు సక్కుబాయి, షాహీన్ మొయిజ్, అలగడప గిరిధర్, జావీద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# క్యామ మల్లేశ్ గెలుపు కోసం చిరుమర్తి ప్రచారం

**నవతెలంగాణ-నకిరేకల్**

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పట్టణంలోని రెండో వార్డు మూసి రోడ్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నకిరేకల్ పట్టణంలో చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వార్డు కౌన్సిలర్ రాచకొండ సునీల్ తో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

ఇటీవల తనకు సమాచారం లేకుండా తెలంగాణ వ్యవహారా ఇన్‌చార్జి దీపాదాసు మున్షి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్‌తోపాటు 12 మంది కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పార్టీలో పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తూనే వీరి చేరికలను సైతం ఆహ్వానిస్తున్నామని, పెద్దలు జానారెడ్డి సమక్షంలో చర్చించుకోవడం జరిగిందన్నారు. వారు తమ పార్టీ, పదవులకు రాజీనామా చేయడం జరిగిందని, పార్టీ నిర్ణయం ప్రకారం అందరం కలిసిమెలిసి పనిచేస్తామన్నారు. రాజకీయాల్లో కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవని దానికి అను గుణంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసు కుంటూ పనిచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, తమ్మడ బోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, మైబలి,రామలింగం, చలపతిరావు పాల్గొన్నారు.

### శివరాజ్‌గౌడ్‌కు ఆలయ కమిటీ సన్మానం

**నవతెలంగాణ-భువనగిరి**

మండలంలోని వీరవెల్లి గ్రామంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి గతంలో విరాళం అందజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్‌ని గురువారం దేవాలయ కమిటీ మరియు గ్రామ ప్రజలు వారి గ్రామానికి ఆహ్వానించి, స్వామివారి దర్శనం చేయించి సన్మానించారు. అనంతరం శివరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అతని వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ, మండల ఉపాధ్యక్షులు సైరెడ్డి మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి సోకం రాజశేఖర్ ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచ్ కల్పనా శ్రీనివాస్ చారి, గ్రామ శాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, నాయకులు మధను జార్జ్, రేగు అంజయ్య, రేపాక రామచంద్రయ్య, నవీన్, భాను గౌడ్, జగదీశ్ గౌడ్, స్వామి గౌడ్, నల్లమాస్ శేఖర్, రవిగౌడ్, ధనంజి నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

### 13న ఫెయిడ్ హాలిడే

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల పోలింగ్ రోజైన ఈ నెల 13వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలు, సంస్థలకు నెగోషియబుల్ చట్టం 1881 కింద నల్లగొండ జిల్లా అంతటా చెల్లింపు (ఫెయిడ్ హాలిడే) సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా పార్లమెంటు ఎన్నికల నిర్వహణకై పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న విద్యా సంస్థలు, కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో ఎన్నికల పోలింగ్ ఏర్పాట్ల నిమిత్తంఈ నెల 12వ తేదీ సైతం సెలవుదినంగా ప్రకటిస్తున్నట్లు ఆమె తెలిపారు.